RNI NO : TEL TEL2023/46567

# అక్షర వేదం

తెలుగు దిన పత్రిక

ప్రతి అక్షరం ప్రజల పక్షం

www.aksharavedam.com

**విలేకరులు కావలెను**

తెలంగాణ ప్రాంతం అన్ని జిల్లాల నుండి స్టాఫ్ రిపోర్టర్లు, జిల్లా ఇంచార్జిలు, మండల రిపోర్టర్లు అర్జెంటుగా కావలెను అనుభవం ఉన్నా లేకున్నా తీసుకోబడును.

చీఫ్ ఎడిటర్: పందిల్ల రవీందర్ (9030653934)

ఎడిటర్ : పొన్నం ప్రసాద్ గౌడ్ (9666992524)

కరీంనగర్ సంపుటి : 03 సంచిక - 115 పేజీలు - 06 వెల - 02/- బుధవారం 19 మార్చి 2025




# ఎస్సీ వర్గీకరణ బిల్లుకు శాసనసభ ఆమోదం

- ☛ఆది నుంచి దళితులకు అండగా నిలిచిన కాంగ్రెస్ పార్టీ
- ☛దళితులను ముందువరసలో నిలిపింది కాంగ్రెస్ పార్టీయే
- ☛ఎస్సీ వర్గీకరణ బిల్లుపై చర్చలో సీఎం రేవంత్‌రెడ్డి

**అక్షర వేదం/హైదరాబాద్, మార్చి 18:** ఎస్సీ వర్గీకరణ బిల్లుకు తెలంగాణ శాసనసభ ఆమోదం తెలిపింది. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి దళితులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటోందని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. పార్టీలో, ప్రభుత్వంలో ఎస్సీలకు కాంగ్రెస్ పార్టీ ఎన్నో అవకాశాలు ఇచ్చిందన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లుపై చర్చ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. బాబూ జగ్జీవన్‌రామ్‌కు కేంద్రంలో వివిధ శాఖల బాధ్యతలు అప్పగించి గౌరవించింది. దేశంలోనే తొలిసారిగా ఎస్సీ వ్యక్తి దామోదరం సంజీవయ్యను సీఎంగా చేసింది కాంగ్రెస్ పార్టీ. ఉమ్మడి రాష్ట్రంలోనూ ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం జరిగింది. దశాబ్దాలుగా సాగిన పోరాటంలో ఎంతో మంది ప్రాణాలు అర్పించారు. 2004లో ఉషా మెహ్రా కమిటీ- వేసి సమస్య పరిష్కరించడానికి కాంగ్రెస్ ప్రయత్నించింది. ఇన్నాళ్లకు నేను సీఎంగా ఉండగానే సమస్య పరిష్కారం కావటం వివరాలు 2లో

# చిన్నచిన్న కేసుల్లో బెయిల్ నిరాకరణలు

- ట్రయల్ కోర్టుల తీరుపై సుప్రీం అసహనం - ప్రజాస్వామ్యంలో పోలీస్ రాజ్యం కారాదని వ్యాఖ్య



**అక్షర వేదం/న్యూఢిల్లీ, మార్చి 18:** ట్రయిల్ కోర్టుల తీరుపై సుప్రీంకోర్టు అసహనం వ్యక్తంచేసింది. చాలా సాధారణ కేసు ల్లో దర్యాప్తు పూర్తయినప్పటికీ బెయిల్ పిటిషన్లను తిరస్కరించడాన్ని అత్యున్నత న్యాయ స్థానం తప్పు బట్టింది. వివరాలు 2లో

# నేడు అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశ పెట్టనున్న భట్టి

అంతకు ముందే కేబినేట్‌లో చర్చించి ఆమోదం




# కమీషన్ల మీదనే కాంగ్రెస్ దృష్టి

- ☛హైడ్రా పేరుతో వసూళ్ల దందా
- ☛పేదల ప్రతాపాలు.. పెద్దలతో ఒప్పందాలు : మాజీమంత్రి కేటీఆర్

**అక్షర వేదం/హైదరాబాద్, మార్చి 18:** అక్రమ వసూళ్ల కోసమే కాంగ్రెస్ పార్టీ హైడ్రాను తీసుకొచ్చిందని మాజీమంత్రి కేటీఆర్ ఆరోపించారు. ప్రభుత్వం సంక్షేమ పథకాలను గాలికి వదిలేసి.. కమీషన్లు ఎక్కడ వస్తాయో అక్కడ దృష్టి పెట్టిందని కేటీఆర్ ధ్వజమెత్తారు. హైడ్రా పేరుతో వసూళ్ల దందా.. మూసీ పేరుతో పేదల ఇండ్లపై పగబట్టిందని విరుచుకుపడ్డారు కేటీఆర్. ఫార్మాసిటీ పేరుతో భూముల చెర.. ఫోర్త్ సిటీ పేరుతో సీఎం కుటుంబ రియల్ వ్యాపారం చేస్తుందని వివరాలు 2లో



# సునీత విజయాల పట్ల భారత్ గర్విస్తోంది



- ☛నీవు క్షేమంగా తిరిగి రావాలని కోరుకుంటున్నాం
- ☛భారత్‌లో పర్యటించాలని ఆకాంక్షిస్తున్నాం
- ☛సునీతా విలియమ్స్‌కు మోడీ లేఖ

**అక్షర వేదం/న్యూఢిల్లీ, మార్చి 18:** భారత సంతతికి చెందిన సునీతా విలియమ్స్ కొన్ని నెలల ఎదురుచూపుల తర్వాత పుడమికి తిరిగి వస్తున్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ స్పందించారు. మిమ్మల్ని భారత్‌లో చూసేందుకు ఎదురుచూస్తున్నాం అని సునీతకు లేఖ రాశారు. ఆమె సురక్షితంగా భూమిపైకి తిరిగిరావాలని, ఆరోగ్యంగా ఉండాలని మోదీ ఆకాంక్షించారు. సునీత సాధించిన విజయాల పట్ల 140 కోట్లమంది భారతీయులు గర్వంగా ఉన్నారని పేర్కొన్నారు. యూఎస్ పర్యటనకు వెళ్లినప్పుడు.. మీ గురించి అడిగి తెలుసుకున్నాను. మీరు వేలాది కి.మీ.దూరంలో ఉన్నప్పటికీ.. మా హృదయాలకు దగ్గరగా ఉన్నారు. మీ అంతరిక్షయాత్ర విజయం సాధించాలని మేమంతా కోరుకుంటున్నాం. మీరు తిరిగి వచ్చిన తర్వాత మిమ్మల్ని భారత్‌లో చూసేందుకు ఎదురుచూస్తున్నాం. తన కుమార్తెలకు ఆతిథ్యం ఇవ్వడం పట్ల భారత్ సంతోషంగా ఉంటుందని మోదీ తన లేఖలో పేర్కొన్నారు. మార్చి ఒకటిన రాసిన లేఖను కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ ఎక్స్ వేదికగా పోస్టు వివరాలు 2లో

# ఓటరు కార్డుతో ఆధార్ అనుసంధానం

అధికారులతో కేంద్ర ఎన్నికల సంఘం కీలక భేటీ



**అక్షర వేదం/న్యూఢిల్లీ,మార్చి18:** ఓటరు జాబితాల తయారీలో అక్రమాలు జరిగాయంటూ విపక్షాలు తీవ్రస్థాయితో విమర్శిస్తున్న వేళ కేంద్ర ఎన్నికల సంఘం కీలక సమావేశం నిర్వహించింది. ఈ సందర్భంగా ఆధార్‌తో ఓటరు కార్డు అనుసంధానంపై కీలక ప్రకటన చేసింది. ఆర్టికల్ 326, ప్రజాప్రాతినిధ్య చట్టం-1950, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకే ఈ అనుసంధాన పక్రియ చేపట్టనున్నట్లు- తెలిపింది. ఇందుకోసం యూనిక్ ఐడెంటి ఫికేషన్ అథారిటీ- ఆఫ్ ఇండియా, ఈసీ సాంకేతిక వివరాలు 2లో



# ఫోర్త్ సిటీ కాదు.. ఫోర్ బ్రదర్స్ సిటీ

- శంభీపూర్ వ్యాఖ్యలపై మండిపడ్డ శ్రీధర్ బాబు

**అక్షర వేదం/హైదరాబాద్, మార్చి 18:** బిఆర్ఎస్ ఎంఎల్సి శంబిపూర్ రాజు, మంత్రి శ్రీధర్ బాబు మధ్య మాటల యుద్ధం నెలకొంది. శాసన మండలిలో ఎంఎల్సి శంబిపూర్ వ్యాఖ్యలపై మంత్రి శ్రీధర్ బాబు మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం కడుతోంది ఫోర్త్ సిటీ కాదు అని, ఫోర్ బ్రదర్స్ సిటీ- అని శంభీపూర్ రాజు అనడంతో శ్రీధర్ బాబు ఊగిపోయారు. సభలో ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరికాదని బాబు వివరాలు 2లో

# పదేళ్లుగా దేవాదుల నిర్లక్ష్యం

- ☛చర్చల లేని రోజే కెసిఆర్ వచ్చి వెళతారు
- ☛మామూలు రోజుల్లో సభను ఎదుర్కొనే ధైర్యం లేదు
- ☛దేవాదుల పంపులను ప్రారంభించిన మంత్రులు



**అక్షర వేదం/వరంగల్,మార్చి18:** గత పదేళ్లు దేవాదులను నిర్లక్ష్యం చేశారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విమర్శించారు. వైఎస్సార్ ఉన్నప్పుడే దేవాదుల ఫేజ్ 1 పూర్తయిందన్నారు. మూడో ఫేజ్ పనులను పూర్తి చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. దేవాదుల పంప్ హౌస్ ఫేజ్ 3 లో భాగంగా నిర్మించిన మోటార్లను మంత్రులు ఉత్తమ్, పొంగులేటి ఆన్ చేశారు. ఒక మోటార్ ఆన్ చేసి నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన పొంగులేటి.. వివరాలు 2లో

# హైకోర్టును తప్పుదోవ పట్టించిన పిటిషనర్‌కు కోటి జరిమానా




**అక్షర వేదం/హైదరాబాద్,మార్చి18:** తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నగేశ్ భీమపాక సంచలన తీర్పు వెల్లడించారు. హైకోర్టును తప్పుదోవ పట్టించిన పిటిషనర్‌కు రూ.కోటి జరిమానా విధిస్తూ సంచలన తీర్పునిచ్చారు. ప్రభుత్వ భూములకు సంబంధించిన కేసు వివరాలు 2లో

# డికె అరుణ ఇంట్లో చొరబడ్డ వ్యక్తి అరెస్ట్




# తాగునీటి సరఫరాలో సంక్షోభం లేదు

- శాసనమండలిలో మంత్రి సీతక్క వెల్లడి



**అక్షర వేదం/హైదరాబాద్, మార్చి 18:** ప్రస్తుతం తాగునీటి సరఫరాలో ఎలాంటి సంక్షోభం లేదని మంత్రి సీతక్క తెలిపారు. నీటి సరఫరాకు ఆటంకం ఏర్పడితే ప్రత్యామ్నాయం ఏర్పాట్లు చేశామని స్పష్టం చేశారు. మంగళవారం శాసన మండలిలో ఆమె మాట్లాడారు. భూగర్భ జలవనరులను కూడా సిద్ధంగా ఉంచామని, నీటి సరఫరాను అనునిత్యం పరిశీలిస్తున్నామని, నీటి సమస్యలపై ఫిర్యాదులకు టోల్‌ఫ్రీ నంబర్ కూడా ఏర్పాటు- చేశామని వివరించారు. వేసవిలో నిరంతరం వివరాలు 2లో

# నేడు అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశ పెట్టనున్న భట్టి

## - అంతకు ముందే కేబినేట్‌లో చర్చించి ఆమోదం



అక్షర వేదం/హైదరాబాద్, మార్చి 18: తెలంగాణలోని కాంగ్రెస్.. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌ను బుధవారం శాసనసభలో ప్రవేశపెట్టనుంది. రాష్ట్ర ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క శాసనసభలో బుధవారం ఉదయం 11.14 గంటలకు ప్రవేశపెట్టనున్నారు. బడ్జెట్‌ను ముందుగా కేబినేట్ ఆమోదించాల్సి ఉంటుంది. దీంతో ఉదయం 9.30 గంటలకు సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సమావేశం కానుంది. అసెంబ్లీ కమిటీ హాలులో మంత్రివర్గ సమావేశమై బడ్జెట్‌కు ఆమోదం తెలుపనుంది. అనంతరం బడ్జెట్ కాపీలతో భట్టి విక్రమార్క అసెంబ్లీకి చేరుకోనున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇది రెండో బడ్జెట్ కావడం విశేషం. బడ్జెట్‌లో ఎలాంటి నిర్ణయాలు ఉండబోతున్నాయని రాష్ట్ర ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలుపై ప్రభుత్వం దృష్టి సారించింది. ఈ నేపథ్యంలో ఏ పథకానికి ఏ మేరకు కేటాయింపులు ఇవ్వబోతున్నదనేది ఆసక్తిగా మారింది. అలాగే ప్రభుత్వ ఉద్యోగులు, రాష్ట్రంలోని ప్రాజెక్టుల విషయంలో కీలక ప్రకటనలు ఉండే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## ఓటరు కార్డుతో ఆధార్ అనుంధానం

(మొదటి పేజీ తరువాయి)

నిపుణుల మధ్య త్వరలోనే చర్చలు ప్రారంభం అవుతాయని ఓ ప్రకటనలో పేర్కొంది. కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్, కమిషనర్లు సుఖ్‌బిర్ సింగ్ సందు, వివేక్ జోషీలు మంగళవారం కేంద్ర హోంశాఖ కార్యదర్శి, లెజిస్లేచర్ కార్యదర్శి, ఎలక్ట్రానిక్స్, ఐటీ- శాఖ కార్యదర్శి, యూఐడీఏఐ సీఈవోతో పాటు- ఈసీ సాంకేతిక నిపుణులతో సమావేశమై చర్చించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 326 ప్రకారం.. భారతీయ పౌరులకు మాత్రమే ఓటు- హక్కు ఉంటు-ంది. అయితే, ఆధార్ కేవలం వ్యక్తి గుర్తింపును మాత్రమే నిర్ధారించగలిగే పత్రం. అందువల్ల ఓటర్ల గుర్తింపు కార్డు (ఊఒఈ)ని ఆధార్‌తో అనుసంధానించడం రాజ్యాంగంలోని ఆర్టికల్ 326, ప్రజాప్రాతినిధ్య చట్టం-1950లోని సెక్షన్లు 23(4), 23(5), 23(6) నిబంధనలు, 2023లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పునకు అనుగుణంగా చేయాలని ఈ భేటీ-లో నిర్ణయించారు. ఇందులో భాగంగా యూఐడీఏ, ఈసీ -టె-క్నికల్ నిపుణుల మధ్య చర్చలు త్వరలోనే ప్రారంభం కానున్నాయని కేంద్ర ఎన్నికల సంఘం పేర్కొంది.

## ఫోర్త్ సిటీ కాదు..ఫోర్ బ్రదర్స్ సిటీ

(మొదటి పేజీ తరువాయి)

హితువు పలికారు. శాసన సభలో ఇంతకంటే దారుణంగా మాట్లాడుతున్నారని శంబిపూర్ వివరణ ఇచ్చారు. వేరే సభ విషయాలు ఈ సభలో అనవసరమని ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అనడంతో ఈ అంశం సద్దుమణిగింది.

## హైకోర్టును తప్పుదోవ పట్టించిన పిటిషనర్‌కు కోటి జరిమానా

(మొదటి పేజీ తరువాయి)

ఒకటి హైకోర్టు వద్ద పెండింగ్‌లో ఉంది. అయితే ఆ విషయాన్ని దాచిన పిటిషనర్ మరో బెంచ్ వద్ద కొత్త పిటిషన్ వేసి ఆర్డర్ తీసుకున్నాడు. ఈ విషయం ధర్మాసనం దృష్టికి రావడంతో జస్టిస్ నగేశ్ ఆగ్రహించారు. ఉన్నత న్యాయస్థానాన్నే తప్పుదోవ పట్టించడంపై మండిపడ్డారు. ఓ పిటిషన్ పెండింగ్‌లో ఉండగా మరో బెంచ్ వద్ద రిట్ పిటిషన్ ఎలా వేస్తారంటూ ధ్వజమెత్తారు. ఈ మేరకు పిటిషనర్‌కు రూ.కోటి జరిమానా విధించారు. కాగా, ప్రభుత్వ భూముల కబ్జాకు పాల్పడే వారికి ఈ తీర్పు ఓ చెంప పెట్టు లాంటిదని పలువురు చర్చించుకుంటున్నారు. మరోవైపు జస్టిస్ నగేశ్ ఇచ్చిన తీర్పు ఇప్పుడు సంచలనంగా మారింది.

# ట్రిపుల్ ఆర్‌తో హైదరాబాద్‌కు మహర్దశ

## - రోడ్ల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెల్లడి

అక్షర వేదం/హైదరాబాద్, మార్చి 18: ఆర్‌ఆర్‌ఆర్ దక్షిణభాగం అలైన్ మెంట్ చేసి కేంద్రానికి పంపుతామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. ఆర్‌ఆర్‌ఆర్ గురించి కేంద్రమంత్రి గడ్కరీతో పలుమార్లు చర్చలు జరిపామని అన్నారు. ఆర్‌ఆర్‌ఆర్ పూర్తయితే హైదరాబాద్ రూపురేఖలు మారిపోతాయని చెప్పారు. వాళ్ల మాదిరిగా తమకు రోడ్లు అమ్ముకునే అలవాటు లేదని బిఆర్‌ఎస్‌పై విమర్శలు గుప్పించారు. భూసేకరణకు సంబంధించి సహకరించాలని కోరుతున్నానని వెల్లడించారు. భూములకు మార్కెట్ ధర ప్రకారం చెల్లింపులు చేస్తామన్నారు. అధికారులపై దాడులు చేయించి అభివృద్ధిని అడ్డుకోవద్దని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హెచ్చరించారు. కేంద్రమంత్రి గడ్కరీని పలుమార్లు కలిసి చర్చించామని, మరో రెండు నెలల్లో అనుమతులు వస్తాయని అన్నారు. మూడు,నాలుగేళ్లలో దీనిని పూర్తి చేస్తామని అన్నారు.

# ఎస్సీ వర్గీకరణ బిల్లుకు శాసనసభ ఆమోదం

(మొదటి పేజీ తరువాయి)

సంతోషకరం. సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన గంటలోపే ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా నిర్ణయం ప్రకటించాం. వెంటనే ఉత్తమ్ నేతృత్వంలో మంత్రివర్గ ఉపసంఘం నియమించాం. మంత్రివర్గ ఉపసంఘం సూచన మేరకు షమీమ్ అక్తర్ కమిషన్ నియమించాం. కమిషన్.. ప్రజల నుంచి 8,681 ప్రతిపాదనలు స్వీకరించింది. కమిషన్ నివేదికను ఏ మాత్రం మార్చకుండా ఆమోదించాం. 59 ఎస్సీ ఉప కులాలను 3 గ్రూపులుగా కమిషన్ విభజించింది. 59 కులాలు ఇప్పటివరకు పొందిన ప్రయోజనాల ఆధారంగా కమిషన్ సిఫార్సులు చేసిందని సీఎం వివరించారు. ఎస్సీ వర్గీకరణ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించిన సభ్యులకు సీఎం కృతజ్ఞతలు తెలిపారు. దశాబ్దాలుగా జరుగుతున్న ఎస్సీ వర్గీకరణ పోరాటానికి గొప్ప విజయం లభించింది. ఇక, ఎస్సీ వర్గీకరణ బిల్లుపై చర్చ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 'స్వాతంత్య్రం వచ్చినప్పటినుంచి కాంగ్రెస్ పార్టీ దళితులకు అండగా ఉంటోంది. దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం జరుగుతోంది. ఎంతో మంది ప్రాణాలు అర్పించారు. బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించిన సభ్యులకు నా కృతజ్ఞతలు. నేను ముఖ్యమంత్రిగా ఉండగానే సమస్య పరిష్కారం కావటం సంతోషం' అని అన్నారు. బిల్లు ఆమోదం పొందిన నేపథ్యంలో.. ఎస్సీ సామాజిక వర్గ ఎమ్మెల్యేలు సంతోషం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం జస్టిస్ షమీమ్ అక్తర్ ఏక సభ్య కమిషన్ సిఫార్సు చేసిన ప్రకారమే 3 గ్రూపులతో ఎస్సీ వర్గీకరణ బిల్లును రూపొందించింది. ఎస్సీల్లో అత్యంత వెనుకబడిన 15 కులాలను గ్రూప్ 1లో చేర్చారు. మొత్తం జనాభాలో వీరి జనాభా 3.288గా ఉంది. వీరికి 1 శాతం రిజర్వేషన్ కల్పించనున్నారు. మధ్యస్థంగా లబ్ధిపొందిన 18 కులాలను గ్రూప్ 2లో చేర్చారు. వీరి జనాభా 62.748గా ఉంది. వీరికి 9శాతం రిజర్వేషన్ కల్పించారు. కాస్త మెరుగైన ప్రయోజనాలు పొందిన 26 కులాలను గ్రూప్ 3లో వేశారు. వీరి జనాభా 33.963గా ఉంది. వీరికి 5 శాతం రిజర్వేషన్ కల్పించారు. ఏ,బీ,సీ,డీ, కేటగిరీలుగా ఎస్సీ వర్గీకరణను చేసే అవకాశం లేదని కమిషన్ స్పష్టం చేసింది. ప్రభుత్వం.. కమిషన్ సిఫార్సుతో పాటు- ఎపిరికల్ డేటాను దృష్టిలో పెట్టు-కుని న్యాయపర చిక్కులు రాకుండా ఉండేలా బిల్లును సిద్ధం చేసింది. 2011 జనాభా లెక్కల ప్రకారం రాష్ట్రంలో ఎస్సీ జనాభా 1,38,78,078. వీరిలో మాదిగలు 67,02,609 ఉండగా.. మాలలు 55,70,244 మంది ఉన్నారు. ఈ లెక్కల ప్రకారం మాలల జనాభా కంటే మాదిగల జనాభా 11.3 లక్షలు ఎక్కువ. ఎస్సీల్లో కేవలం ఈ రెండు కులాల జనాభానే 80 శాతం వరకు ఉంటు-ందని ఓ అంచనా. అందరికీ కలిపి 15 శాతం రిజర్వేషన్లు ఉన్నాయి. ఈ మొత్తం కోటాలో మాలలే ఎక్కువ లాభం పొందుతున్నారనే గొడవ దశాబ్దాల క్రితమే మొదలైంది. 1972 నుంచి మాదిగ వర్గానికి చెందిన నేతలు ముఖ్యమంత్రుల్ని కలుస్తూ వినతి పత్రాలు ఇస్తూ వచ్చారు. మంద క్రిష్ణ మాదిగ కూడా దీనిపై ఎప్పటినుంచో మాట్లాడుతున్నారు..' 1996 నాటికి మాదిగలు 18 వేల ఉద్యోగాల్లో ఉండగా, వాటిలో 80-90 శాతం నాల్గో తరగతి ఉద్యోగాలే. మరోవైపు, మాలలు అన్ని రకాలవీ కలిపి 72 వేల ఉద్యోగాల్లో ఉన్నారని అన్నారు.

# కమీషన్ల మీదనే కాంగ్రెస్ దృష్టి

(మొదటి పేజీ తరువాయి)

ఆరోపించారు. ట్రిపుల్ ఆర్ పేరుతో పేదల భూముల ఆక్రమించుకుంటుందన్నారు. పేదలపై ప్రతాపం చూపిస్తూ.. పెద్దలతో ఒప్పందాలు కుదుర్చుకుంటుందన్నారు. నాడు మద్యం వద్దని చెప్పిన రేవంత్ రెడ్డి.. నేడు మద్యం ముద్దు అంటున్నారని పేర్కొన్నారు. ధరల సవరణ పేరుతో, కొత్త బ్రాండ్ల పేరుతో అక్రమ ఒప్పందాలు చేసుకుంటున్నారని కేటీఆర్ పేర్కొన్నారు. ఆరు గ్యారంటీలు గాలికి వదిలేసి.. వాటిపై ప్రశ్నించిన వారిని జైలుకు పంపిస్తున్నారని తెలిపారు. రైతుభరోసా రాదు.. రుణమాఫీ కాదు.. పంటలు కొనుగోలు చేయరు.. రూ.500 క్వింటాలు ధాన్యానికి బోనస్ బోగస్ అయింది.. తులం బంగారం ఇయ్యరు.. ఉద్యోగాలు వేయరు.. ఉద్యోగులకు పీఆర్సీ రాదు, డీఏలు ఇవ్వరు అని కేటీఆర్ మండిపడ్డారు. సత్యం వధ.. ధర్మం చెర బట్టిందన్నారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో దేశానికే దిక్సూచిగా ఎదిగిన తెలంగాణను.. 15 నెలల కాంగ్రెస్ పాలనలో అథం పాతాళానికి తీసుకెళ్లారు. ఆర్థికశక్తిగా ఎదిగిన తెలంగాణను ఆగం చేసి బీద అరుపులు అరుస్తున్నారు. ఇది పాలన కాదు పీడన.. ఇది సర్కారు కాదు సర్కస్ కంపెనీ అని రేవంత్ రెడ్డి సర్కార్‌పై కేటీఆర్ తీవ్ర విమర్శలు గుప్పించారు. **కాంగ్రెస్ పాలనలో రైతన్నలను వెంటాడుతున్న కష్టాలు..** కాంగ్రెస్ పాలనలో రైతన్నలను కష్టాలు వెంటాడుతూనే ఉన్నాయని మాజీమంత్రి కేటీఆర్ అన్నారు. సాగుకు సరిపడా విద్యుత్, నీళ్లు లేక పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. రైతు రుణమాఫీ కాక, రైతు భరోసా నిధులు విడుదల కాకపోవడంతో అన్నదాతలు దుర్భర పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. రేవంత్ రెడ్డి సర్కార్ వ్యవసాయ రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోంది. సాగునీరు లేక పంటలు ఎండిపోతున్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తోంది. ఈ పరిస్థితులపై బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. ముంచుకొస్తున్న ముప్పును ముందే హెచ్చరించినా.. ఈ తెలివిలేని కాంగ్రెస్ సర్కారు తలకెక్కలేదు అని కేటీఆర్ విమర్శించారు. కల్పతరువు లాంటి కాళేశ్వరం ప్రాజెక్టుపై కక్షగట్టొద్దని మొత్తుకున్నా విషం తప్ప విషయం లేని ముఖ్యమంత్రి వినిపించుకోలేదు. కళ్ల ముందే పచ్చని పంటలు ఎండుతున్నాయని వ్యవసాయ శాఖ సమర్పించిన ప్రాథమిక నివేదిక రాష్ట్ర ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటిదని కేటీఆర్ పేర్కొన్నారు. ఓవైపు రుణమాఫీ కాక, పెట్టుబడి సాయం రాక అన్నదాత అల్లాడుతున్న సమయంలో గోరి చుట్టు మీద రోకలి పోటులా పంటలు ఎండటంతో రైతు బతుకు ఆగమైంది. ఇది కాలం తెచ్చిన కరువు కాదు, కాంగ్రెస్ కక్షగట్టి తెచ్చిన కరువు కాబట్టి రైతులను ఆదుకునే పూర్తి బాధ్యత ముఖ్యమంత్రిదే. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు కూడా జరుగుతున్న ఎండిన ప్రతి ఎకరానికి వెంటనే రూ.25 వేల నష్ట పరిహారం ప్రకటించి వెంటనే చెల్లించాలి. రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత నుంచి తప్పించుకోవాలని చూస్తే రైతులతో కలిసి కాంగ్రెస్ సర్కారు భరతం పడతాం అని కేటీఆర్ హెచ్చరించారు. జై కిసాన్.. జై తెలంగాణ.. అని కేటీఆర్ నినదించారు.

## తాగునీటి సరఫరాలో సంక్షోభం లేదు

(మొదటి పేజీ తరువాయి)

తాగునీటి కోసం రిజర్వాయర్ల నుంచి నీటిని సరఫరా చేస్తామని, నీటి సరఫరా అవసరాలకు 2024 జనవరి నుంచి ఇప్పటివరకు రూ.298 కోట్లు- మంజూరు చేశామన్నారు. 34 భారీ తాగునీటి సరఫరా పథకాల కోసం రూ.745 కోట్లు- కేటాయించామని, గ్రామాల్లో నీటి అవసరాల కోసం రూ.175 కోట్లతో ప్రతిపాదనలు పంపామని సీతక్క ప్రకటించారు.

## సునీత విజయాల పట్ల భారత్ గర్విస్తోంది

(మొదటి పేజీ తరువాయి)

చేశారు. ఈ లేఖ పట్ల సునీత సంతోషం వ్యక్తంచేశారు. దేశ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. సునీతా విలియమ్స్, వ్యోమగామి బుచ్ విల్మోర్, మరో ఇద్దరు ఆస్ట్రోనాట్‌లతో కలిసి వారు భారత కాలమానం ప్రకారం బుధవారం తెల్లవారుజామున 3.27 గంటలకు పుడమికి చేరుకుంటారని అమెరికా అంతరిక్ష సంస్థ నాసా ప్రకటించిన విషయం తెలిసిందే. 2024 జూన్ 5న ప్రయోగించిన బోయింగ్ వ్యోమనౌక 'స్టార్‌లైనర్'లో సునీత, విల్మోర్‌లు ఐఎస్‌ఎస్‌కు చేరుకున్నారు. వారం రోజులకే తిరిగి భూమిని చేరుకోవాల్సి ఉంది. అయితే, స్టార్‌లైనర్‌లో సాంకేతిక సమస్యలు తలెత్తడంతో వ్యోమగాములు లేకుండానే అది భూమికి తిరిగొచ్చింది. నాటినుంచి సునీత, విల్మోర్‌లు ఐఎస్‌ఎస్‌లోనే చిక్కుకుపోయారు. ఎట్టకేలకు వీరిరువురు తిరిగి భూమికి వస్తున్నారు. బుధవారం తెల్లావరుజామున వీళ్లు భూమ్మీదకు రానున్నారు. ఆమె ఆరోగ్యం బాగుండాలని దేశ ప్రజలు ప్రార్థిస్తున్నారని అన్నారు. తను అమెరికా పర్యటనకు వెళ్లినప్పుడు ట్రంప్‌ని కలిసినా.. లేదా బైడన్‌ని కలిసినా.. ఆమె ఆరోగ్యం గురించి విచారించినట్లు పేర్కొన్నారు. 140 కోట్ల భారతీయులు ఆమె సాధించిన ఘనతకు గర్వపడుతున్నారని తెలిపారు. ఆమె భర్త మైఖెల్ విలియమ్స్‌కి సునీతతో పాటు బుచ్ విల్‌మోర్‌కి కూడా ఆయన బెస్ట్ విషెస్ తెలియజేశారు.

## చిన్నచిన్న కేసుల్లో బెయిల్ నిరాకరణలు

(మొదటి పేజీ తరువాయి)

ప్రజాస్వామ్య దేశం పోలీసుల రాజ్యంలా పని చేయకూడదని హితవు పలికింది. ఒక చిన్న కేసులో బెయిల్ కోసం దాఖలైన పిటిషన్ విచారణ సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేసింది. ఒక ప్రజాస్వామ్య దేశం పోలీసుల రాజ్యంలా పని చేయకూడదు. ఇక్కడ నిజాలతో సంబంధం లేకుండా చట్టం అమలుచేసే సంస్థలు కొందరు వ్యక్తులను నిర్బంధించేందుకు ఏకపక్ష ధోరణితో వ్యవహరిస్తారు. అలా చేయడం ఆమోదయోగ్యం కాదు. రెండు దశాబ్దాల క్రితం.. చిన్న కేసుల్లో బెయిల్ పిటిషన్లు హైకోర్టు, సుప్రీంకోర్టులకు చాలా అరుదుగా వచ్చేవి. ట్రయిల్ కోర్టు స్థాయిలో పరిష్కారం కావాల్సిన కేసులకు సంబంధించి బెయిల్ పిటిషన్ల విషయంలో అత్యున్నత న్యాయస్థానం తీర్పు ఇవ్వడమనేది దిగ్భ్రాంతి కలిగిస్తోంది. దర్యాప్తు పూర్తయి ఛార్జిషీట్ దాఖలు చేసినప్పటికీ నిందితుడి బెయిల్ పిటిషన్‌ను ట్రయల్ కోర్టు, గుజరాత్ హైకోర్టు తిరస్కరించాయి. మేజిస్ట్రేట్లు విచారించగలిగే కేసుల్లో బెయిల్ విషయాలను సుప్రీంకోర్టు ముందుకు తీసుకు రావడం దురదృష్టకరమని అభయ్ ఎస్ ఓకా అసహనం వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు ఈ అంశాన్ని గురించి ప్రస్తావించడం ఇదే తొలిసారి కాదు. చిన్నచిన్న నేరాలకు సంబంధించిన కేసుల్లోను బెయిల్ మంజూరుచేయడంలో ట్రయల్ కోర్టులు, హైకోర్టులు మరింత ఉదారవాద వైఖరితో వ్యవహరించాలని సూచించింది.

# రిజర్వేషన్ల పోరాటానికి ముందుండి నాయకత్వం వహిస్తా...

## ● తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి



అక్షర వేదం/హైదరాబాద్, మార్చి 18: బలహీన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించే వరకు జరిగే పోరాటానికి ముందుండి నాయకత్వం వహిస్తానని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో పారదర్శకంగా, నిబద్ధతతో నిర్వహించిన కుల సర్వేను తప్పుబడితే బీసీలు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని విడమరిచి చెప్పారు. విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ బిల్లును శాసనసభ ఆమోదించిన నేపథ్యంలో రాష్ట్రంలోని ఆయా బీసీ సంఘాలు నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్యమంత్రి ప్రసంగించారు. 2026లో జరిపే జన గణనలో కులగణన చేర్చాలని శాసనసభలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించాం. మనం అందరం కలిసి కొట్లాడితే కుల గణనను ఎందుకు చేర్చరు. కొట్లాడితే తెలంగాణ రాలేదా? కొట్లాడితే దేశానికి స్వతంత్రం రాలేదా? కొట్లాడితే జన గణనలో కుల గణన ఎందుకు చేర్చరు. జన గణనలో ఒకసారి కులగణన చేర్చితే ఆ తర్వాత ప్రతి పదేళ్లకోసారి మరింత స్పష్టత వస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ, కులగణన చరిత్రలో ఒక మైలు రాయిగా నిలుస్తుంది. ఈ ప్రక్రియలో భాగస్వాములం కావడం మాకు గర్వకారణంగా ఉంది. దీన్ని తప్పుబడితే బీసీలకు తీవ్ర నష్టం జరుగుతుంది. బలహీన వర్గాలు తమ హక్కుల సాధన కోసం చేసే పోరాటానికి పూర్తి మద్దతుగా నిలబడుతా. ఈ సర్వే పునాది లాంటిది. పునాదిలోనే అడ్డుపడితే మీకు మీరే అన్యాయం చేసుకున్న వారవుతారు. ముందు అమలు చేసుకుని తర్వాత అవసరాన్ని బట్టి సవరణలు చేసుకోవచ్చు. ఈ కుల గణన అందరికీ భగవద్గీత, బైబిల్, ఖురాన్ లాంటిది. కులం ముసుగులో రాజకీయంగా ఎదగాలని భావించే వారి ఉచ్చులో పడొద్దని హితవు చెప్పారు.

# పదేళ్లుగా దేవాదుల నిర్లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

గత ప్రభుత్వం కమిషన్ల కోసమే తాపత్రయపడింది కానీ.. ప్రాజెక్టును పట్టించుకోలేద న్నారు. సాగునీటి సమస్యకు గత ప్రభుత్వమే కారణమని విమర్శించారు. మిషన్ భగీరథ పేరుతో 39 వేల కోట్లు- ఖర్చు చేసినా ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. సమాధానం చెప్పాల్సి ఉంటది కాబట్టే కేసీఆర్ అసెంబ్లీకి రావట్లేదన్నారు. చర్చ లేనిరోజునే కేసీఆర్ అసెంబ్లీకి వస్తారని ఎద్దేవా వేశారు పొంగులేటి. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్ అసెంబ్లీని ఫేజ్ చేసే దమ్ములేదు.. అందుకే చర్చ లేని సమయంలో.. బడ్జెట్ చదివే సమయంలో అసెంబ్లీకి వచ్చిపోతున్నారని మండిపడ్డారు. ఇవాళ రాష్ట్రంలో ఉన్న నీటి ఎద్దడికి కారణం కేసీఆరే.. కేసీఆర్ ప్రభుత్వం దేవాదుల ప్రాజెక్టును నిర్లక్ష్యం చేసింది.. కమిషన్ల కోసం శిలా ఫలకాల కోసమే కొత్త ప్రాజెక్టులు తెచ్చారు.. దేవాదులను నిర్లక్ష్యం చేశారు ఆరోపించారు. ఇక, ఉమ్మడి వరంగల్ జిల్లాలో అనుకున్న దాని కంటే రైతులు ఎక్కువ సాగు చేశారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. రైతుల పంటల ఎండిపోకుండా కాపాడే ప్రయత్నం చేస్తున్నాం.. బడ్జెట్ సమావేశాల కంటే రైతుల సమస్యలే ముఖ్యమని వచ్చాం.. ఎంత పొద్దుపోయినా పంపు ఆన్ చేసి వెళతాం.. నాటి ప్రభుత్వం దేవాదుల పూర్తి చేసి ఉంట్గే ÷తులకు ఈ స్థితి వచ్చేది కాదు అన్నారు. ఇక, అంచనా వ్యయం పెరగడానికి కూడా కేసీఆర్ నిర్లక్ష్యమే కారణం.. తాగునీరు, సాగునీరు సమస్యకు గత కేసీఆర్ సర్కారే కారణమని ఆరోపించారు. ఒక లిప్టుతో ఆపరేట్ చేసినా 60-70 వేల ఎకరాల ఆయకట్టు-కు ప్రయోజనం చేకూరేది.. యుద్ధ ప్రాతిపదికన పనులు చేస్తున్నామని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. దేవాదుల ఆయకట్టుకు నీరందించడం సంతోషంగా ఉందన్నారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. స్టేషన్ ఘన్ పూర్, జనగామ,పాలకుర్తి,పరకాల, భూపాలపల్లి నియోజకవర్గాల్లోని ఆయకట్టుకు నీరందుతుందన్నారు. గత పదేళ్లుగా దేవాదుల ప్రాజెక్టును నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. మార్చి19 న దేవాదుల రావాలనుకున్నాం కానీ..బడ్జెట్ ఉండటంతో ఇవాళే వచ్చామన్నారు. హనుమకొండ జిల్లా దేవన్నపేట దగ్గర దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ పంప్ ను మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రులతో పాటు- ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జనగామ, హనుమకొండ, వరంగల్ జిల్లాలకు చెందిన కలెక్టర్లు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# డికె అరుణ ఇంట్లో చొరబడ్డ వ్యక్తి అరెస్ట్




అక్షర వేదం/హైదరాబాద్, మార్చి 18: భాజపా ఎంపీ డీకే అరుణ ఇంట్లో చొరబడిన వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితుడిని ఢిల్లీకి చెందిన అక్రమ్‌గా గుర్తించారు. అతడిని వెస్ట్ జోన్ డీసీపీ విజయ్‌కుమార్, జూబ్లీహిల్స్ పోలీసులు విచారిస్తున్నారు. ఎంపీ ఇంట్లోకి చొరబడేందుకు గల కారణాలను తెలుసుకుంటు-న్నారు. అక్రమ్ గతంలో హైదరాబాద్‌లోని పాతబస్తీ, ఢిల్లీలోని పలు ప్రాంతాల్లో చోరీలకు పాల్పడినట్లు- సమాచారం. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో సీపీ సీవీ ఆనంద్ సోమవారం ఎంపీ ఇంటికి చేరుకుని వివరాలను సేకరించిన విషయం తెలిసిందే. ఆదివారం తెల్లవారుజామున 4 గంటల సమయంలో జూబ్లీహిల్స్ రోడ్ నంబరు 56లోని ఎంపీ నివాసంలోకి నిందితుడు ముసుగు ధరించి ఇంటి వెనుక నుంచి లోపలికి ప్రవేశించాడు. సీసీ కెమెరా వైర్లను కత్తిరించి, సుమారు గంట పాటు- ఇంట్లో తిరిగి అక్కడి నుంచి జారుకొన్నాడు. ఆమె కుమార్తె ఉదయం నిద్రలేచి చూసేసరికి ఇల్లంతా చిందరవందరగా ఉంది. వంట గది కిటికీ గ్రిల్ తొలగించడం గమనించారు. దీనిపై ఎంపీ డ్రైవర్ లక్ష్మణ్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో విచారణ చేపట్టి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన చిన్నారెడ్డి

అక్షర వేదం/వనపర్తి: హైదరాబాద్ నాంపల్లి కి చెందిన గణేష్ సింగ్ కు లక్ష రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును, హైదరాబాద్ చార్మినార్ కు చెందిన శ్రీరాములుకు 34,000/- రూ.ల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి అందజేశారు. కార్యక్రమంలో తాండూర్ జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## అధికారులను అడ్డుకున్న రత్నాపూర్ గ్రామస్థులు



అక్షర వేదం/రామగిరి: మంగళవారం రోజు రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీ మేడిపల్లి శివారులో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు స్థల పరిశీలనకు వచ్చిన అధికారులను గ్రామస్థులు అడ్డుకున్నారు. కోకాకోలా కంపెనీ ఏర్పాటు చేయడానికి సుమారు 203 ఎకరాల భూమి అవసరం కాగా మంగళవారం కంపనీ ప్రతినిధులు కరీంనగర్ ఇండస్ట్రియల్ జోనల్ మేనేజర్ మహేశ్వర్ అధికారులు రాగా వారిని గ్రామ ప్రజలు రోడ్డుపై బైఠాయించి అధికారులను,పోలీసులను, కంపెనీ ప్రతినిధులను అడ్డుకున్నారు. తాము భూమిని ఇవ్వమని తేల్చిచెప్పారు. అధికారులకు, ప్రజలకు మధ్య తీవ్ర ఆందోళన కొనసాగింది. ఈ కార్యక్రమంలో రత్నాపూర్ గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వరంగల్‌లో వ్యభిచార ముఠా గుట్టురట్టు

**- ఇన్‌స్టాగ్రామ్ వలలో మైనర్లు..**



అక్షర వేదం/వరంగల్: మైనర్ బాలికలను వ్యభిచార ముఠాలోకి దింపుతున్న అరాచక గ్యాంగ్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఇన్‌స్టాగ్రామ్ వేదికగా యువతిని ప్రలోభపెట్టి, మద్యం-గంజాయికి బానిస చేయించి, నర్సంపేటలో అత్యాచారానికి పాల్పడ్డారని పోలీసుల విచారణలో వెల్లడైంది.పోలీసులకు బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు, ప్రత్యేక దర్యాప్తుతో నిందితులను అదుపులోకి తీసుకున్నారు. ముఠా సభ్యుల సంబంధాలు, విస్తృత నెట్‌వర్క్‌పై విచారణ కొనసాగుతోంది. ఇంకా ఎవరైన ఉన్నారా? ఇతర బాలికలు కూడా ఈ ముఠా బారినపడినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పోలీసుల దర్యాప్తు తర్వాత మరింత దారుణ నిజాలు వెలుగులోకి వచ్చే అవకాశముంది.ఈ ముఠాలో అబ్దుల్ అఫ్నాన్, శైలాని బాబా, మొహమ్మద్ అల్తాఫ్, మీర్జా ఫైజ్ బేగ్, లత, నవ్యలున్నారు. హిందూ యువతులను వినియోగించి మైనర్లను ట్రాప్ చేస్తున్నట్లు దర్యాప్తులో బయటపడింది.

## అధికారులను అడ్డుకొని నిరసన తెలిపిన గ్రామస్తులు

అక్షర వేదం/మంథని: రత్నాపూర్ గ్రామపంచాయతీ పరిధి మేడిపల్లి శివార్ లో గల ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటుకు స్థల పరిశీలనకు వచ్చిన అధికారులను రత్నాపూర్ గ్రామస్తులు అడ్డుకొని నిరసన తెలిపారు. కోకో కోలా కంపెనీ ఏర్పాటుకు సుమారు 203ఎకరాల స్థలం అవసరం కానుండగా మంగళవారం రోజున కంపెనీ ప్రతినిధులు,కరీంనగర్ ఇండస్ట్రియల్ జోనల్ మేనేజర్ మహేశ్వర్, అధికారులు గ్రామంలో పర్యటించారు. కంపెనీ ఏర్పాటుకు మేము ఏ మాత్రం భూమి ఇచ్చే ప్రసక్తే లేదని వారు తేల్చి చెప్పారు..

# అంతరిక్షం నుంచి క్షేమంగా తిరిగి రావాలని విద్యార్థుల ప్రదర్శన

**● సునీత విలియం, భారీ విల్మోర్ రాక కోసం**

**ఆక్స్ ఫర్డ్ గ్రామర్ స్కూల్ బ్యానర్లతో స్వాగతం**




హైదరాబాద్, మార్చి 18 (అక్షర వేదం) : సుమారు 8 నెలల పాటు అంతరిక్షంలో చిక్కుకుపోయిన సునీత విలియం, భారీ విల్మోర్ లను ఆక్స్ ఫర్డ్ గ్రామర్ స్కూల్ విద్యార్థులు తిరిగి భూమికి స్వాగతించే అద్భుత బ్యానర్లను మంగళవారం ప్రదర్శించారు. వారు సురక్షితంగా తిరిగి రావడానికి స్పేస్ ఎక్సచేసిన చారిత్రాత్మక ప్రయత్నాలను గౌరవిస్తూ విద్యార్థులు, అధ్యాపకులు ఈ అద్భుత అంతరిక్ష యాత్రను వీక్షించడానికి ఎదురుచూస్తున్నారని స్కూల్ కరస్పాండెంట్ కట్టా ప్రభాకర్ తెలిపారు. వ్యోమగాముల పట్టుదలను, ధైర్యాన్ని వారు ప్రశంసించారు. స్పేస్ ఎక్స్ ఇంజనీర్లు, శాస్త్రవేత్తలు అకుంఠిత ప్రయత్నాల వల్ల రెస్క్యూ నౌక వలన ఇది సాధ్యమైనదని కొనియాడారు. ఈ సందర్భంగా విద్యార్థులు అంతరిక్ష పరిశోధనల పురోగతి గురించి, శాస్త్ర సాంకేతిక రంగాలను ఎంచుకోవడానికి ఇటువంటి సంఘటనలు వారిని ప్రేరేపించే విధంగా ఉన్నాయని వారు ఉత్సాహంతో తెలియజేశారు. యువ అభ్యాసకులలో అంతరిక్ష శాస్త్రం పట్ల ఉత్సుకతను పెంచడానికి ఈ పాఠశాల ఒక నిదర్శనంగా నిలిచింది. ఆక్స్ ఫర్డ్ గ్రామర్ స్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన బ్యానర్లతో విద్యార్థుల తల్లిదండ్రులు సెల్ఫీలు దిగి వ్యోమగాములతో కలిసి ఉన్నట్లుగా అనుభూతులను పొందుతున్నారు.

# యాదవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉగాది పురస్కారాలు



అక్షర వేదం/మంథని: పెద్దపల్లి జిల్లా అఖిల భారత యాదవ మహాసభ,యాదవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లాలోని నిష్ఠాతులైన యాదవులను గుర్తించి పురస్కారాలు అందజేయడం జరుగుతుందని మంగళవారం రోజున మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ లో జిల్లా ఉగాది పురస్కారాల కన్వీనర్ మంద భాస్కర్ యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మంథని మండల యాదవ సంఘం అధ్యక్షుడు పర్శవేన మోహన్ యాదవ్,యాదవ సంఘం నాయకులు మాట్లాడుతూ యాదవులలో నిష్ఠాతులైన యాదవులను గుర్తించే కార్యక్రమం ఇది.ఈ ఉగాది పురస్కారాల 2025 సన్నాహక సమావేశంను అఖిల భారత యాదవ మహాసభ పెద్దపల్లి జిల్లా అనుబంధ సంఘాలు,సెలక్షన్ కమిటీ సభ్యులతో కలిసి సమావేశం ఏర్పాటు చేశామన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా మంథని నియోజకవర్గంలోని మంథని,ముత్తారం,రామగిరి, కమాన్ పూర్ మండలాలలోని యాదవులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. అర్హులైన యాదవులు అప్లికేషన్ లను ఈ నెల 23 లోపు దరఖాస్తులు చేసుకోవాలని, అప్లికేషన్ల స్క్రీనింగ్ మార్చి 25న ఉంటుందన్నారు.అవార్డుల ప్రధాన కార్యక్రమం ఉగాది పండుగ రోజు 30న రాఘవపూర్ లోని రాధాకృష్ణ గార్డెన్‌లో సన్మాన కార్యక్రమం చేపట్టామన్నారు.యాదవ **జిల్లా కమిటీ ఎంపిక చేసే విభాగాలు.** ప్రింట్ మీడియా విభాగం, ఎలక్ట్రానిక్ మీడియా విభాగం, సాహితి,సాహిత్య రంగ విభాగం,సాంస్కృతిక రంగ విభాగం,రాజకీయ రంగ విభాగం.మహిళా సాధికారత విభాగం, స్వచ్ఛంద సేవ విభాగం,విద్యా రంగ విభాగం,ప్రతిభా పురస్కార్ ఈ తెలుగు సంవత్సరంలో ఉన్నత ఉద్యోగాన్ని సాధించిన శ్రమ కుటుంబం. తదితర రంగాల్లో అత్యంత ప్రతిభ కనబరిచిన మేధావులు అందరికీ ప్రతిభా పురస్కారాలతో సత్కరిస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమాన్ని యాదవులందరు కలిసి విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బత్తిని లక్ష్మణ్ యాదవ్, మంథని డివిజన్ యూత్ అధ్యక్షులు కనవేన శ్రీనివాస్ యాదవ్, ఉపాధ్యక్షులు వేముల లక్ష్మణ్ యాదవ్, కానుగంటి ఓదెలు యాదవ్, ముత్తారం మండలం అధ్యక్షులు కాసు తిరుపతి యాదవ్, యూత్ అధ్యక్షులు చెలికల యుగేందర్ యాదవ్, యాదవ్ నాయకులు పెరవేన లింగయ్య యాదవ్, మర్రి సతీష్ యాదవ్,కావటి సతీష్ యాదవ్, కొడారి మల్లేష్ యాదవ్,మాధరవేన కిషన్ యాదవ్, యాదవ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మల్లు స్వరాజ్యం మహిళలకి స్ఫూర్తిదాయకం..

**● ఖనిలో మల్లు స్వరాజ్యం కాలనీ అవిర్భావ వేడుకలు..**

అక్షర వేదం/గోదావరిఖని: మార్చి 18: సాయుధ తెలంగాణ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం 3వ వర్ధంతి సభను మంగళవారం మల్లు స్వరాజ్యం కాలనిలో ఘనంగా నిర్వహించారు. అలాగే కాలనీ 2వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ పెద్దపల్లి జిల్లా సెక్రటరి వై. యాకయ్య హజరై మాట్లాడుతూ, భూమికోసం, భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన సాయుధ తెలంగాణ పోరాటం భూస్వాములని వ్యతిరేకంగా పోరాడిన వీరవనిత స్వరాజ్యం అన్నారు. ఆమెను స్ఫూర్తిగా తీసుకుని భూ పోరాట కేంద్రంగా నిర్మాణ చేపట్టి 2సం"లు పూర్తి కావస్తున్న సందర్భంగా కాలని ఆవిర్భావ దినోత్సవం జరుపు కోవడం సంతోషంగా ఉందన్నారు. మల్లు స్వరాజ్యం కాలనీ లో ఉన్న అన్ని సమస్యలపై పోరాడి సాదించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ నెల25న మున్సిపల్ ఆఫీస్ ముందు జరిగే ధర్నా లో పార్టీ రాష్ట్ర సెక్రటరి జాన్ వెస్లీ ముఖ్య అతిధి గా వస్తున్నారని అధిక సంఖ్యలో పాల్గొని ధర్నా జయప్రదం చేయాలని కోరారు. గోదావరిఖని పట్టణ సెక్రటరీ మహేశ్వరి అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లాకమిటి సభ్యులు మేదరి సారయ్య, నాయకులు సృజన, అరుణజ్యోతి, భాస్కర్, రజిత, సులోచన, కృష్ణకుమారి, మణెమ్మ, సరిత, పద్మ, వనిత, పర్వీన్, పావని, కవిత, స్వప్న, అంజలి, అంకమ్మ, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.




# నిరుద్యోగులు యువ వికాస పథకాన్ని ఉపయోగించుకోవాలి

**● తెలంగాణ రాష్ట్ర బీసీ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్**




హైదరాబాద్, మార్చి 18 (అక్షర వేదం) : యువ వికాస పథకాన్ని ఉపయోగించుకుని యువత ఉపాధి కల్పించుకోవాలని బీసీ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి నిరుద్యోగ యువతకు వినూత్న పథకాలు ప్రవేశపెట్టాలని చేస్తున్న కృషిలో భాగంగా 'రాజీవ్ యువ వికాసం' అనే వినూత్న కార్యక్రమాన్ని అమల్లోకి తేవడం హర్షణీయం అని పేర్కొన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించడానికి రాజీవ్ యువ వికాస్ పథకం ఎంతగానో ఉపయోగ పడుతుందని అన్నారు. ఈ పథకం కింద నిరుద్యోగులకు స్వయం ఉపాధి కల్పించడానికి బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనారిటీ రుణం మంజూరు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. ఆధార్ కార్డు, రేషన్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయ ధ్రువీకరణ పత్రం, బ్యాంకు అకౌంట్ నెంబర్, పాస్పోర్ట్ ఫోటో మొబైల్ నెంబర్లు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంటుందని అన్నారు. రాజీవ్ యువ వికాసం పథకంలో భాగంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ నిరుద్యోగులకు, యువ వికాసానికి మార్చి 17 నుండి ఏప్రిల్ 4 వరకు దరఖాస్తుల స్వీకరణ జరుగుతుందని అన్నారు. ఏప్రిల్ 6 నుండి 30 వరకు లబ్ధిదారుల ఎంపిక యూనిట్ల కేటాయింపు ప్రక్రియ చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. క్యాటగిరి 1లో లక్ష వరకు రుణం 80 శాతం రాయితీ, క్యాటగిరి రెండు లో రెండు లక్షల వరకు సహాయం 70 శాతం రాయితీ, మూడవ కేటగిరిలో మూడు లక్షల వరకు సహాయం 60 శాతం రాయితీ, కల్పించడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో టిపిసిసి ఓబిసి సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొంటి విక్రమ్ యాదవ్, ఓబీసీ సెల్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ దేశ బోయిన రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# యాదవ ఉగాది పురస్కారాలకు ఆహ్వానం..



అక్షర వేదం/గోదావరిఖని: మార్చి 18: రామగుండం నగర యాదవ సంఘం కార్యాలయంలో మంగళవారం యాదవ చారిటబుల్ ట్రస్ట్, అఖిల భారత యాదవ మహాసభ పెద్దపల్లి జిల్లా సమావేశం నిర్వహించారు. సెలక్షన్ కమిటీ జిల్లా కో కన్వీనర్ ఆవుల రాజేష్ యాదవ్ పాల్గొని మాట్లాడుతూ.. ఉగాది పండుగ ను పురస్కరించుకొని వివిధ రంగాల్లో నిష్ఠాతులైన యాదవులైన ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా, సాహితి, సాహిత్య, సాంస్కృతిక, రాజకీయ రంగం, మహిళా సాధికారత, స్వచ్ఛంద సేవ, విద్యా రంగం, ప్రతిభా పురస్కార్ అవార్డ్ లతో సత్కరించనున్నామని తెలిపారు. అప్లికేషన్లు ఈనెల23 వరకు స్వీకరించబడును. 25నస్క్రీనింగ్ చేసి 30న ఉగాది వేడుకలను రాధాకృష్ణ గార్డెన్, రాఘవపూర్ లో ఉగాది పురస్కార అవార్డుతో సత్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామగుండం వర్కింగ్ ప్రెసిడెంట్ గుంపుల యాదవ్, యూత్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆర్కే యాదవ్, సీనియర్ యాదవ సంఘం నాయకులు ముష్కే శంకర్, ఓయూ జేఏసీ వైస్ ప్రెసిడెంట్ మారం శ్రీనివాస్, పెద్దపల్లి జిల్లా ఉగాది పురస్కారాల కన్వీనర్ మంద భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# జోగులాంబ ఆలయ అభివృద్ధిపై సమీక్షా

**● చిన్నారెడ్డి అజయ్ కల్లం భేటీ**



అక్షర వేదం/వనపర్తి : ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ప్రఖ్యాత జోగులాంబ ఆలయ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి రిటైర్డ్ చీఫ్ సెక్రటరీ అజయ్ కల్లం సమీక్ష నిర్వహించారు. మంగళవారం ప్రజా భవన్ లో జరిగిన ఈ భేటీలో జోగులాంబ ఆలయ అభివృద్ధికి తీసుకోవాల్సిన ప్రణాళికపై చిన్నారెడ్డి అజయ్ కల్లం చర్చించారు.కొన్నేళ్ల క్రితం మహబూబ్ నగర్ కలెక్టర్ గా విధులు నిర్వహించిన సందర్భంగా అజయ్ కల్లం జోగులాంబ ఆలయాన్ని వెలుగులోకి తీసుకుని వచ్చి అభివృద్ధి పనులు చేపట్టారు. జోగులాంబ ఆలయ అభివృద్ధిలో ఉన్న అనుభవాన్ని అజయ్ కల్లం పంచుకున్నారు. జోగులాంబ ఆలయ అభివృద్ధి కోసం దేవాధాయ, ధర్మాధాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరి శైలజా రామయ్యర్, కమిషనర్ శ్రీధర్ సహా ఆలయ కమిటీతో ఇప్పటికే రెండు సార్లు సమీక్షా సమావేశాన్ని నిర్భహించినట్లు చిన్నారెడ్డి తెలిపారు. వచ్చే 20 వ తేదీన మరోమారు సమావేశాన్ని నిర్వహించి జోగులాంబ ఆలయ అభివృద్ధి పనులపై తుది నిర్ణయం తీసుకోనున్నట్లు చిన్నారెడ్డి వివరించారు. సత్వరమే చేపట్టాల్సిన పనుల కోసం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశామని చిన్నారెడ్డి పేర్కొన్నారు.తక్షణ పనులలో భాగంగా ఆలయ ప్రాంగణంలో లైటింగ్, పార్కింగ్, ఆలయ చరిత్రతో ప్రచార బోర్డులు పెట్టాలని, అందుకు బస్సు స్టాండ్స్, రైల్వే స్టేషన్స్, ముఖ్య ప్రదేశాలను ఎంపిక చేయాలని కమిటీకి ఆదేశించినట్లు చిన్నారెడ్డి తెలిపారు.ఆలయ అభివృద్ధిలో భాగంగా బోటింగ్, టూరిజం అభివృద్ధి, అతిథి గృహాల నిర్మాణాలు, ఎవెన్యూ ప్లాంటేషన్, ఆర్చిల ఏర్పాటు వంటి పనులు చేపట్టనున్నట్లు చిన్నారెడ్డి పేర్కొన్నారు.ఈ భేటీలో వ్యవసాయ విశ్వవిద్యాలయం రిటైర్డ్ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ రాఘవ రెడ్డి, రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎండీ, సీడ్స్ గ్రోవర్స్ సంఘం అంతర్జాతీయ అధ్యక్షులు డాక్టర్ కేశవులు, తదితరులు పాల్గొన్నారు.

# చివరి ఆయకట్టు రైతు సోదరులకు సాగునీరు అందిస్తున్న మంత్రికి కృతజ్ఞతలు

**● కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ముస్కుల సురేందర్ రెడ్డి**



అక్షర వేదం/మంథని: మంథని చివరి ఆయకట్టు రైతులకు సాగునీరు అందిస్తున్న ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్లా శ్రీధర్ బాబు కు కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ముస్కుల సురేందర్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వేసవి కాలంలో చివరి ఆయకట్టు ప్రాంతమైన మంథని నియోజకవర్గంలోని మంథని,ముత్తారం,కమాన్ పూర్,రామగిరి మండలంలోని చివరి ఆయకట్టు రైతులకు పొలాలు ఎండిపోకుండా మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవ తీసుకొని అధికారులతో ఎప్పటికప్పుడు మాట్లాడుతూ సాగునీరు అందించేందుకు కృషి చేస్తున్నారని దీంతో మంథని ప్రాంతానికి ఈ వేసవికాలంలో సాగునీరు ఇచ్చి రైతులను ఆదుకున్న మంత్రి శ్రీధర్ బాబుకు, అధికారులకు రైతుల పక్షాన సురేందర్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.రైతులు కూడా పెద్ద మనసుతో వారి పొలాల్లో సాగునీరు అందినాక ,చివరి ఆయకట్టు రైతులకు కూడా నీళ్లు వెళ్లేలా సహకరించాలని వారు ఒక ప్రకటనలో కోరారు.

# కాళేశ్వరం సేఫ్ అయితే గోదారిని ఎందుకు ఎండబెట్టారు....!

● రైతులకు నీళ్లందక..రైతు కన్నీటి వ్యధ రేవంత్ సర్కార్ మూటకట్టుకుంది..! ● రామగుండం మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్



అక్షర వేదం/పెద్దపల్లి జిల్లా ప్రతినిధి: రైతు ఎడ్చిన రాజ్యం బాగుపడినట్లు చరిత్రలో లేదు... తెలంగాణ రైతంగాన్ని అరిగొస పేడుతున్నా రెవంత్ సర్కార్ కు పాపం తాకుతుందని రామగుండం మాజీ శాసనసభ్యులు, పెద్దపల్లి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. గోదావరిగొసను, ప్రజలు, రైతులు, మత్స్యకారుల బాధలను మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కి విన్నవించేందుకు మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, కో ఆర్డినేటర్ బోడ్డు రవీందర్ ఆధ్వర్యంలో గోదావరి గొస మహ పాదయాత్ర మంగళవారం రెండవ రోజు పెద్దపల్లి నుండి సాగింది. ముందుగా తెలంగాణ తల్లి విగ్రహం, అంబేద్కర్ విగ్రహాలకు మాజీ ఎమ్మెల్యే చందర్ పూల మాలలు వేసారు. తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కేసీఆర్ మీద కోపంతో కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం కులిందని నెపం మ్మెపి కాంగ్రెస్ ప్రభుత్వం బాదునాం చెసిందని... కాళేశ్వరం సేఫ్ అని మంత్రి ఉత్తమ్ కుమార్ మాట్లాడారని కాళేశ్వరం సేఫ్ గా ఉంటే గోదావరి నది ఎందుకు ఎండిదని ప్రశ్నించారు. మెడిగడ్డలో కుంగిన ఫిల్లర్లను కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు మరమత్తు చేయడం ల్దేదో చేప్పాలన్నారు. వృధాగా సముద్రంలో కలుస్తున్న గోదావరి జలాలను ఒడిసి పట్టి ఎంతో గోప్పగా కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేసి తెలంగాణ తొలి సిఎం కేసీఆర్ గోదావరినదికి జీవం పోస్తే అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన రెవంత్ సర్కార్ గోదావరినదిని ఎండబెట్టి రైతులను ప్రజలను అరిగొస పెడుతున్నరన్నారు. రైతుల గోస రేవంత్ సర్కార్ కు తాకుతుందన్నారు. కాళేశ్వరం అంటే ఏదో ఒక చిన్న ఆనకట్ట కాదని, కాళేశ్వరం ప్రాజెక్టు అంటే మూడు బరాజ్‌లు, 15రిజర్వాయర్లు, 19సబ్ స్టేషన్లు, 21పంపు హౌస్లు, 200 కిలో మీటర్ల సొరంగాలు, 1530కిలో మీటర్ల గ్రావిటీ కెనాళ్లు, 98కిలో మీటర్ల ప్రెజర్ మెంట్స్??, 141టీఎంసీల కెపాసిటీ ఉన్న 530మీటర్ల ఎత్తుకు ఎత్తిపోయడం, 240టీఎంసీల ఉపయోగంతో కాళేశ్వరం ప్రాజెక్టును గొప్పగా నిర్మించారని అన్నారు. అపర భగీరథుడు కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టును కడితే కడుపు మంటతో మేడిగడ్డ పేరుతో కాళేశ్వరాన్ని ఎండబెట్టి గోదావరి కన్నీటి గోసకు కారణమైన కాంగ్రెస్ ప్రభుత్వ దుర్మార్గాలను ఎండగట్టేందుకోసం చేపట్టిన గోదావరి తల్లి కన్నీటి గోస మహాపాదయాత్ర చేపట్టామన్నారు. గోదావరి తల్లి కన్నీటి గోసను వివరిస్తూ, కాళేశ్వరం ప్రాజెక్టు విశిష్టత, కాంగ్రెస్ సర్కారు నిర్లక్ష్య వైఖరిని ఎండగడుతూ ఈ నెల 22వరకు ఉద్యమాల పురిటి గడ్డ నుంచి గోదావరిఖని నుంచి ఎర్రవెల్లికి 180కిలో మీటర్ల మహా పాదయాత్ర కొనసాగనుందన్నారు. పెద్దపల్లి జిల్లాలో మహా పాదయాత్రకు అడుగడుగునా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు.పెద్దపల్లి నుండి మొదలైన మహ పాదయాత్రకు ప్రజలు బహ్మారథం పట్టారు. మాజీ ఎమ్మెల్యే చందర్ కి హరతులు పడుతూ గ్రామాల్లో అపూర్వ స్వాగతం పలికారు. పెద్దపల్లి జిల్లా కేంద్రం లో పెద్దపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష, రఘువీర్ సింగ్, గంట రాములు మాజీ కార్పోరేటర్లు పూదరి చంద్రశేఖర్, హన్మంతూ, బిక్షపతి, పెద్ది వెంకటేష్ యాత్రకు మద్దతు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్లు కల్వచర్ల కృష్ణ వేణీ, పెంట రాజేష్ పాముకుంట్ల భాస్కర్ నాయకులు బోడ్డుపల్లి శ్రీనివాస్, మేతుకు దేవరాజు,కౌటం బాబు, బండారి ప్రవీన్, ఆర్శనపల్లి శ్రీనివాస్, కొడి రామకృష్ణ, బచ్చాల రాములు, మేతుకు దేవరాజు, ఇరుగురాళ్ల శ్రావన్, ఉప్పు రాజ్ కుమార్, బుర్ర వెంకన్న, ఆవునూరి వెంకటేష్, వెన్నం రవీందర్, పల్లె మధు, కడమంచి శివ రేబెల్లి సాగర్, రామారాజు, కిరన్ జీ, ముద్దసాని సంధ్యారెడ్డి, గుర్రం పద్మ పాల్గొన్నారు.

# బీసీ బిల్లులను స్వాగతిస్తున్నాం

**రాష్ట్ర బడ్జెట్లో బీసీలకు 42 శాతం బడ్జెట్ కేటాయించాలి**

**ముఖ్యమంత్రిని కలిసి కోరిన బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి**

అక్షర వేదం,హైదరాబాద్:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీసుకువచ్చిన బీసీ బిల్లులను స్వాగతిస్తున్నామని బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లును తెచ్చినందుకు కృతజ్ఞతగా మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కార్యాలయంలో కలిసి బీసీల సమస్యలపై వినతి పత్రం అందజేశారు. అనంతరం కుందారం గణేష్ చారి మాట్లాడుతూ 42 శాతం రిజర్వేషన్లపై బిల్లు తీసుకువచ్చి కేంద్రం వైపు చూడకుండా అమలు అయ్యేటట్టు చూడాలని కోరారు. రాష్ట్రం నుండి వచ్చిన ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వం అంగీకరించాలని లేని పక్షంలో దేశవ్యాప్తంగా ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీల జనాభా దామాషా ప్రకారం బడ్జెట్లో 42 శాతం వాటా ఇవ్వాలని డిమాండ్ చేశారు. 50 వేల కోట్ల రూపాయలతో బీసీల సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలని ప్రతి కార్పొరేషన్ కు 1000 కోట్లు కేటాయించాలని కోరారు. నిరుద్యోగ యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలతో పాటు బీసీ బిల్లు ప్రకారం తక్షణమే రాష్ట్రంలో చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఈ అంశంపై మంత్రులు కొండ సురేఖ, ఉత్తం కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పిసిసి ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, విప్పు ఆది శ్రీనివాస్, బిర్లా ఐలయ్య, శంకర్ ను వివిధ బీసీ సంఘాల నాయకులతో కలిసి వెళ్లి కృతజ్ఞతలు తెలిపారు.



# వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా,మేడిపల్లి మండల కమిటి డైరీ ఆవిష్కరణ

● ఆవిష్కరించిన ఎక్సైజ్ సిఐ రవి, ట్రాఫిక్ సీఐ రవీందర్





అక్షర వేదం/మేడ్చల్ మల్కాజ్గిరి, మేడిపల్లి: మార్చి 18: వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా (WJI) డైరీని నారపల్లి ఎక్సైజ్ స్టేషన్ సిఐ రవి, ఘట్కేసర్ ట్రాఫిక్ సీ ఐ రవీందర్ లు మంగళవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎక్సైజ్ సిఐ రవి మాట్లాడుతూ... ప్రస్తుతం యువకులు కాలేజీ విద్యార్థులు డ్రగ్స్ మహమ్మారి వైపు ఆకర్షితులవుతూ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ శాఖ తరపున విస్తృత తనిఖీలు చేసి గంజాయి రవాణాను అరికట్టడానికి శాసశక్తుల కృషి చేస్తున్నామని తెలిపారు. మీడియా ప్రతినిధులు సైతం గంజాయి మహమ్మారి అనర్థాలపై అవగాహన కల్పిస్తూ సహకరించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.ఘట్కేసర్ ట్రాఫిక్ సిఐ రవీందర్ మాట్లాడుతూ.. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించి ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని, ఎండనక వాననక రోడ్లపై విధులు నిర్వహించే ట్రాఫిక్ పోలీసుల సూచనలను పాటించాలని కోరారు. ట్రాఫిక్ నియమ నిబంధనలపై మీడియాలో ప్రచారం చేసి వాహనదారులను అప్రమత్తం చేయడంలో మీడియా సైతం బాధ్యత వహించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డబ్ల్యుజెఐ మేడిపల్లి మండల అధ్యక్షుడు కూరెళ్ళ ఉపేందర్, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, కోశాధికారి శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ సీఎం చంద్రశేఖర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ వెంకన్న, జాయింట్ సెక్రెటరీ నందీశ్వర్, అడ్వైజర్ శంకరా చారి,కమిటీ ప్రతినిధులు వేద ప్రకాష్,దీపక్, రమేష్ బాబు,కిరణ్ నాయక్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి గోస మహాపాదయాత్రకు జిల్లాలో బ్రహ్మారథం పడుతున్న ప్రజలు...

● రైతులను గోస పెట్టుకున్న ఏ ప్రభుత్వం మనుగడ సాగలేదని గుర్రం సంపత్ గౌడ్





అక్షర వేదం/సుల్తానాబాద్: గోదావరిఖని టు ఎర్రవెల్లి ఫామ్ హౌస్ కొండ పోచమ్మ రిజర్వాయర్ వరకు ప్రారంభమైన గోదావరి కన్నీటి కోసం మహా పాదయాత్ర రెండవ రోజు పెద్దపల్లి జిల్లాలోని చిన్నకల్వల లో మంగళవారం జిల్లా ఎంపీటీసీ ల ఫోరం, మాజీ జిల్లా అధ్యక్షులు, చిన్నకల్వల ఎంపీటీసీ టిఆర్ఎస్ నాయకులు గుర్రం సంపత్ గౌడ్ చిన్నకల్వల గ్రామంలో రైతులు మహిళలతో రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరు కంటి చందర్ కోఆర్డినేటర్ బొడ్డు రవీందర్ లు చేపట్టిన మహా పాదయాత్రకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సంపత్ గౌడ్ మాట్లాడుతూ, ప్రజలను రైతులను గోసపెట్టుకున్న ఏ ప్రభుత్వం మనుగడ సాగించలేదని రైతు కన్నీటి గోస రేవంత్ సర్కారుకు ఉసురు తాకుతుందని హెచ్చరించారు. రైతులు ప్రజల పాలిట రేవంత్ సర్కార్ దుష్ట పాలన కొనసాగిస్తుందని, ఏ గ్రామంలో రైతులు ప్రజలు సబ్బండ వర్గాలు సంతోషంగా లేరని ఏడాది కాలంలో అనేక విధాలుగా ప్రజలను ప్రభుత్వం అరిగోస పెడుతుందని రైతులకు సాగు నీరు అందక వ్యవసాయ ఇబ్బందుల్లో పడ్డారని రైతు ఏడ్చిన రాజ్యం ఏ ప్రభుత్వానికి మంచిది కాదని కెసిఆర్ కలలుగన్న కాళేశ్వరం ప్రాజెక్టుపై నిందారోపణలతో గోదావరిని ఎండబెట్టి ఉత్తర తెలంగాణలోని వేలాది ఎకరాల పంటలకు సాగునీరు ఇవ్వకుండా రైతులను అరిగోస పెట్టుకుంటున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలి

● ఎమ్మెల్యే పదవి నుండి భర్తరఫ్ చేయాలి
● గిరిజన బిడ్డ సుజాత నాయక్ కు క్షమాపణ చెప్పాలి
● లేని పక్షంలో ఎక్కడికి కక్కడ అడ్డుకుంటాం
● గిరిజన శక్తి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ వెంకటేష్ చౌహాన్



అక్షర వేదం,హైదరాబాద్: గిరిజన మహిళలపై అత్యంత నీచంగా మాట్లాడిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిని తక్షణమే అనర్హుడిగా ప్రకటించి, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని గిరిజన శక్తి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ వెంకటేష్ చౌహాన్ డిమాండ్ చేశారు. ఈ ఘటనపై ఎస్సీ ఎస్టీ కమిషన్ తగిన విచారణ జరపాలని కోరారు. హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ పై ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ వెంకటేష్ చౌహాన్ మంగళవారం పత్రిక ప్రకటన విడుదల చేశారు. కొంతకాలంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి వేధింపులతో గురి చేస్తూ ఇప్పుడు మాటలతో అవమానించడం సరికాదని వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. గిరిజన మహిళ అయినందునే ఇంత అవమానకరంగా మాట్లాడారని, వ్యక్తిత్వాన్ని దెబ్బతీస్తూ కుటుంబ సభ్యుల మానసిక శోభకు గురిచేసిన సుధీర్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని కోరారు. అహంకారంతో మాట్లాడిన వారిని కఠినంగా శిక్షించాలన్నారు. ఒకవైపు అసెంబ్లీ నడుస్తుంటే సుధీర్ రెడ్డి రోడ్లపై చిల్లర కొట్లాటలు చేస్తూ కాంగ్రెస్ పార్టీ కి అంటిస్తున్నారని విమర్శించారు. ఈ విషయాన్ని ఇంతటితో వదిలిపెట్టమని సీఎం రేవంత్ రెడ్డి మంత్రుల దృష్టికి తీసుకెళ్లి సుధీర్ రెడ్డి ని అరెస్ట్ చేసే అంతవరకు వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు.



# మిషన్ భగీరథ నీటి సమస్యల కోసం ఫిర్యాదుల బాక్స్ ఏర్పాటు చేయండి

అక్షర వేదం/కోరుట్ల మార్చి 18: మిషన్ భగీరథ నల్లాలకు మోటర్ల ను బిగించడం వలన నీటి సమ స్యలు ఏర్పడుతున్నాయి.ఈ వేస వి కాలం మొదలైనప్పటి నుంచి మె ట్ పల్లి ప్రాంతంలో మిషన్ భగీరథ నల్లాల ద్వారా గతంలో లాగా నీరు సరిగా రావడం లేదు దీంతో మా కు టుంబాలకు నీరు సరిపోవడం లేదు కొంతమంది మిషన్ భగీరథ నల్లా లకు మోటర్లను బిగించడం వలన నీటి సమస్యలు ఏర్పడుతున్నాయి ఇట్లాగే నీటి సమస్యలు కొనసాగితే ఏప్రిల్ మే నెలలో స్కూళ్ల నుంచి వి ద్యార్థులు ఇంటికి రావడం వల్ల నీ టి వినియోగం ఎక్కువగా పెరుగు తాయి కాబట్టి మున్సిపల్ అధికా రులు మరియుమిషన్ భగీరథ అధి కారులు నల్లాలకు మోటార్లు ఎవ రు బిగించిన వారిపై చర్యలు తీసు కోవాలని మెట్ పల్లి పట్టణ ప్రజల కు మిషన్ భగీరథ నీటి సమస్యలు తీర్చగలరని మున్సిపల్ కమిషనర్ ను కోరారు.అట్లాగే నీటి సమస్యల కోసం మున్సిపల్ ఆధ్వర్యంలో (ఫి ర్యాదుల బాక్స్ ను ఏర్పాటు చేయ గలరని కోరడం జరిగింది.ఈ కార్య క్రమంలో గోరుమంతుల సురేందర్, కుర్మా దేవయ్య, సొమిడి మహేం దర్, తిరుపతి పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులకు హెల్త్ చెకప్ నిర్వహించిన మున్సిపల్ కమీషనర్



అక్షర వేదం/కోరుట్ల మార్చి 18: మున్సిపల్ కమిషనర్ టి.మోహన్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యా లయంలో పారిశు ద్ధ్య కార్మికులకు అవగాహన సదస్సు నిర్వహించి హెల్త్ చెకప్ చేసినారు.మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ పారిశు ద్ధ్య కార్మికుల హెల్త్ చెకప్ చేయిం చడం జరుగుతుందని తెలిపినారు. పారిశుద్ధ్య కార్మికులు ఆరోగ్యంగా ఉండాలని పారిశుద్ధ్య పని ఎంత ముఖ్యమో ఆరోగ్యం కూడా అంతే ముఖ్యమని తెలిపినారు.ఈ కార్య క్రమంలో ఇన్చార్జి సానిటరీ ఇన్స్పె క్టర్ రత్నాకర్,ఎన్విరాన్మెంట్ ఇంజ నీర్ విష్ణు, ముజీబ్, వైద్యులు డాక్ట ర్ వాణి,యు పి హెచ్ సి,ఏ అశోక్, డి.పవన్ కుమార్, బి.అనూష,బి. శారద, లాస్య, శంకర్, రాజేష్, రవి, రాజమణి పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

# ఖనిలో యూత్ కాంగ్రెస్ సంబరాలు..!

- యువ వికాసం పథకంతో రాష్ట్ర సర్కార్ యువతకు పెద్దపీట..



అక్షర వేదం/గోదావరిఖని: మార్చి 18: యూత్ కాంగ్రెస్ రామగుండం నియోజవర్గ అధ్యక్షుడు నాజీముద్దీన్ ఆధ్వర్యంలో మంగళవారం గోదావరిఖని చౌరస్తాలో టపాసులు కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. కార్పోరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్ హాజరై మాట్లాడుతూ... రాష్ట్రంలో ఐదు లక్షల మంది నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్న ఆలోచనతో 6వేల కోట్ల రూపాయలతో రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం ఫథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. స్వయం ఉపాధి కింద అసలైన, అర్హులైన నిరుద్యోగ యువతీ, యువకులకు ఈ పథకం ప్రయోజనం చేకూరాలని స్పష్టం చేశారు. జూన్ 2 వ తేదీన 5 లక్షల మంది లబ్దిదారులను ప్రకటిస్తారు. ఈ పథకం ద్వారా ప్రతి నియోజకవర్గంలో 4 నుంచి 5 వేల మందికి ఉపాధి కలుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని రామగుండం నియోజకవర్గ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ తిప్పారపు శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ కార్పొరేషన్ అధ్యక్షుడు కౌటం సతీష్, టౌన్ ప్రెసిడెంట్ శివ, దిటి బాలరాజ్ కుమార్, ముస్తఫా, నాయిని ఓదెలు, గట్ల రమేష్, కొప్పుల శంకర్, బొమ్మక రాజేష్, చుక్కల శ్రీనివాస్, దాసరి సాంబమూర్తి, ధూళికట్ట సతీష్, సింహాచలం తదితరులు పాల్గొన్నారు.



# ఏ.ఐ. ద్వారా విద్యార్థులకు సులభతరంగా విద్య బోధన

● పెద్దపల్లి జిల్లాలో 20 పాఠశాలల్లో పైలెట్ ప్రాజెక్టు కింద అమలు ● రామగుండం లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



అక్షర వేదం/రామగుండం : మంగళవారం జిల్లా కలెక్టర్ రామగుండం మండలం గాంధీ పార్క్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల,ఉర్దూ మీడియం ఎంపిపిఎస్ స్కూల్,ఇంగ్లీష్ మీడియం లను కలెక్టర్ తనిఖీ చేశారు. ఎ.ఐ విద్యా బోధన కోసం ఆయా పాఠశాలలో ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్ లను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ (ఏ.ఐ) ను వినియోగిస్తూ విద్యార్థుల ఆకట్టుకునేలా సులభ రీతిలో బోధన ప్రారంభించాలని అన్నారు. విద్యార్థులకు మంచి లెర్నింగ్ ఎక్స్పీరియన్స్ దక్కేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రయోగాత్మకంగా జిల్లా పరిధిలో ప్రాథమిక పాఠశాల విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పెంచేందుకు ఏ.ఐ సహాయంతో నూతన బోధన పద్ధతులను ప్రవేశపెట్టిందని, మన పెద్దపల్లి జిల్లాలో 20 ప్రభుత్వ పాఠశాలలో ముందస్తుగా పైలెట్ ప్రాజెక్టు కింద ఏ.ఐ. విద్యాబోధనను ప్రారంభిస్తున్నామని అన్నారు.ఏ.ఐ.కోర్సు ప్రతి విద్యార్థికి ప్రత్యేకంగా ఉంటుందని, విద్యార్థి సామర్థ్యాన్ని అంచనా వేస్తూ దానికి అనుగుణంగా బోధన జరిగేలా ఏ.ఐ. కోర్సులు రూపొందించడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో 3 నుంచి 5వ తరగతి చదివే విద్యార్థులకు కనీస అభ్యాస సామర్థ్యాలు పెంచేలా ఎ.ఐ ను వినియోగించడం జరుగుతుందని అన్నారు. పిల్లలు తెలుగు, ఆంగ్లం బాగా చదివి, రాసేలా, గణిత అంశాల్లో పట్టు సాధించేలా చూడడమే ఈ కార్యక్రమం లక్ష్యమని అన్నారు. ప్రతి పాఠశాలలో ఇంటర్నెట్ సదుపాయంతో కంప్యూటర్లను ఏర్పాటు చేస్తారని, వెనుకబడిన విద్యార్థులను బ్యాచ్ గా ఎంపిక చేసి, తెలుగు ఆంగ్లం గణితంలో ఏ.ఐ. ద్వారా తయారు చేసిన పాఠాల బోధిస్తారని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ పాఠశాలల్లో ఏఐ పాఠాలు నేర్చుకుంటున్న చిన్నారులతో ముచ్చటించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, ఏ.ఎం.ఓ డాక్టర్ పిఎం షేక్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్‌లో బిసి లకు 30 వేల కోట్లను కేటాయించాలి

● బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్య దర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ డిమాండ్



అక్షర వేదం/జగిత్యాల మార్చి 18: జగిత్యాల జిల్లా కేంద్రంలో మంగళ వారం జరిగిన బిసి సంక్షేమ సంఘం సమావే శంలో రాష్ట్ర కార్యద ర్శి ముసిపట్ల లక్ష్మి నారాయణ మా ట్లాడుతూ తెలంగాణ శాసన సభ లో ప్రవేశ పోయే బడ్జెట్ లో బిసి ల కు 30 వేల కోట్లను కేటాయించా ల ని ముసిపట్ల లక్ష్మీనారాయణ డిమాం డ్ చేశారు.రాష్ట్ర జనాభాలో సగానికి పై గా ఉన్న బిసి లకు గత ప్రభుత్వాలు మొండిచెయ్యి చూపించాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు కామా రెడ్డి డిక్లరేషన్ లో బిసి లకు 100 కో ట్లకు పైగా బడ్జెట్ కేటాయి స్తామని హామీలు ఇచ్చారు.ఇచ్చిన హా మీ లను నామ మంత్రంగానే 6,7 కోట్లు మాత్రమే కేటాయించారన్నారు రాష్ట్ర జనాభాలో సగానికి పైగా చట్ట సభల్లో బిసి లకు 42 శాతం రిజర్వే షన్లు పొం దేలా కేంద్రంపై ఒత్తిడి తీ సుకురావాలని వాటిని అమలు జరిగేలా బిసి లకు సబ్ ప్లాన్ వెంటనే అమలు చేయాలని బిసి లకు కాం ట్రాక్టులో 40 శాతం బిసి రిజర్వే షన్ కల్పించాలని బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీనారాయణ డిమాం డ్ చేశారు.ఈ కార్యక్రమం లో బిసి యు వజన సంఘం జిల్లా అధ్యక్షుడు కొక్కు గంగాధర్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ తిరు పురం రంచందర్,మహిళా సంక్షేమ సం ఘం ప్రధాన కార్యదర్శి రాచకొండ రోజా, సాంస్కృతిక కార్యదర్శి బొమ్మిడి న రేష్ కుమార్,యువజన సంఘం జిల్లా ఉపా ధ్యక్షుడు అనుమల్ల సంజయ్ సామ్రా ట్ ,నియోజకవర్గ అధ్యక్షురాలు బండపె ల్లి మల్లీశ్వరి,పట్ట ణ అధ్యక్షుడు రాపర్తి రవి,యూత్ కో-ఆర్డినేటర్ హృషికేష్, బండపెల్లి నర్సయ్య,లతోపాటు బిసి నాయ కులు తదితరులు పాల్గొన్నారు.

# దేశం మొత్తం తెలంగాణ వైపు చూస్తోంది..

- ఎక్కడ లేని విధంగా కులగణన చేపట్టామని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ అసెంబ్లీలో అన్నారు



అక్షరవేదం/గోదావరిఖని: మార్చి18: దేశవ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం చారిత్రక నిర్ణయం తీసుకుందని రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ అన్నారు. మంగళవారం అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ.. ఎక్కడలేని విధంగా రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో కులగణన పారదర్శకంగా చేపట్టారని అన్నారు. అన్ని పార్టీల నిర్ణయం మేరకు అసెంబ్లీలో కులగణనపై క్యాబినెట్ లో ఒక నిర్ణయం తీసుకున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెనుకబడిన వారికి అన్ని విధాలుగా అండదండగా ఉంటుందన్నారు. రాహుల్ గాంధీ పాదయాత్రలో కులగణనపై ప్రత్యేక నిర్ణయం తీసుకోవ డం హర్షనీయమన్నారు. తెలంగాణ దేశానికి రోల్ మోడల్ గా ఉందన్నారు. కుల గణన విషయంలో అసెంబ్లీ తీసుకున్న నిర్ణయం అన్ని వర్గాలకు బంగారు భవిష్యత్తు ఉంటుందన్నారు.

# కుక్కల దాడిలో మరణించిన గొర్లకు ప్రభుత్వం నష్ట పరిహారం అందించాలి

● యాదవ సంఘం అడహాక్ కమిటీ

జగిత్యాల జిల్లా అధ్యక్షుడు గనవే ని మల్లేష్ యాదవ్



అక్షర వేదం/కోరుట్ల మార్చి 18: మెట్ పల్లి మండలం వెంపేట్ గ్రా మానికి చెందిన రాచర్ల అంజయ్య యాదవ్ కు చెందిన 22 గొర్లు ప్ర మాద వశాత్తు కుక్కల దాడిలో మ రణించడం దురదృష్టకరమనీ సు మారు లక్ష యాభై వేల నష్టం జరి గిందని మరణించిన గొర్లకు ప్రభు త్వం నష్ట పరిహారం అందించి బాధి తుడిని ఆదుకోవాలని యాదవ సం ఘం అడహాక్ కమిటీ జగిత్యాల జి ల్లా అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్ మెట్ పల్లి మండల ఇంచా ర్జ్ తిప్పణవేణి రవి యాదవ్ అన్నా రుమంగళవారం వెంపేట్ గ్రామంలో బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కి సం బంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడారు అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ ఫోన్ లో బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రభు త్వం తరపున సంబంధిత అధికా రులు కలెక్టర్ తో మాట్లాడి తగిన స హాయం అందించడానికి కృషి చే స్తామని తెలిపారు.పంతంగి రాజేం దర్ యాదవ్, మల్లయ్య యాదవ్, రమేష్ యాదవ్ తదితరులు పా ల్గొన్నారు.

# అసెంబ్లీలో బిసి రిజర్వేషన్ల బిల్లును ఆమోదించడం హర్ష నీయం

● టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి శేర్ నర్సారెడ్డి



అక్షర వేదం/కోరుట్ల మార్చి 18: బిసిలకు విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల ఎన్నికలలో బిసి రాజకీయ రిజర్వేషన్లను 42 శాతం పెంచుతూ అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బిసి బిల్లు ఏకగ్రీవంగా ఆమో దం పొందడం హర్షనీయమని టిపి సిసి లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి ఒక ప్రకటనలో తెలిపా రు. అసెంబ్లీలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ బిల్లు పెట్టినం దుకు సిఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞ తలు తెలిపారు.42 శాతం బిసి రిజ ర్వేషన్ బిల్లుకు న్యాయస్థానాల్లో ఆ టంకాలకు అవకాశం ఉన్నందున భారత రాజ్యాంగంలోని 9వ షె డ్యూల్లో చేర్చాలని ఆయన ప్రభు త్వానికి విజ్ఞప్తి చేశారు.ఈ బిల్లు ద్వారా బిసిలకు స్థానిక సంస్థలు, విద్య, ప్రభుత్వ ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లనువర్తింపజేయ డం అభినందనీయమన్నారు. అ సెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం బిసి బి ల్లు ప్రవేశపెట్టడం చారిత్రాత్మకమనీ తెలంగాణ బిసి బిల్లుకు కేంద్ర ప్రభు త్వం మద్దతు ఇవ్వాలని టిపిసిసి లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ న ర్సారెడ్డి విజ్ఞప్తి చేశారు.

# పేదింటి బిడ్డ పెళ్లికి చేయూత..



అక్షర వేదం/చెన్నూర్: చెన్నూర్ పట్టణం కొత్తగూడెం కాలనీకి చెందిన నేన్నెల రజిత కుమార్తె వివాహం జరిగింది. వీరి ఆర్థిక పరిస్థితుల గురించి ఈ క్రింద తెలిపిన దాతలు దృష్టికి తీసుకొని వెళ్లడం జరిగింది1) చెన్నూర్ ఎంఎల్ఏ ,2) మూల రాజిరెడ్డి,3) మేకల రామస్వామి , కారెంగుల రాములు వాకర్ అసోసియే షన్, 4) పెద్దింటి శ్రీను 5) నాయిని తిరుపతి ( ఫ్రూట్ షాప్ ),6) పెండ్యాల మధుసూదన్,7) ఎన్నం ప్రశాంత్ ( ఎల్ఐసి మరియు స్టార్ హెల్త్ ఏజెంట్),8) ఎన్నం ప్రకాష్ (సిద్ధివినాయక ఎంటర్ప్రైజెస్),9) రాంశెట్టి వెంకటేష్ ( మహాకాళి వాడ ),10) ఎన్నం సతీష్( బైక్ మెకానిక్ సెంటర్),11) గాదె బాపు (పద్మనగర్), 12) గుర్రం మహేష్ (పోస్ట్ ఆఫీస్),13) కుర్మ పున్నం గౌడ్ ( సినిమా టాకీస్),14) వొళ్యాల సందీప్ ఆర్ టి ఏ కన్సల్టెంట్ ఏజెంట్ ) కొత్త బస్టాండ్,15) నారే వెంకటేష్ ( పద్మనగర్ బ్రిక్స్ ),16) అంబటి సురేష్ ( ఫిష్ సెంటర్),17) మామిడి సాయిచందు ( ఫోటో అండ్ వీడియో ఎడిటర్), మీరంతా మా ద్వారా పెద్ద మొత్తంలో ఆర్థిక సహాయం అందజేసినారు మీ అందరికి పేరు పేరునా ప్రతి ఒక్కరికి శిరస్సు వంచి పాదాభివందనాలు తెలియజేస్తున్నాను భగవంతుడు వీరం దరికీ ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు కలుగజేయాలనీ అలాగే ఇలాంటి నిరుపేదలకు చేయూత అందించే శక్తిని ఇవ్వాలని ఆ దేవున్ని ప్రార్థిస్తున్నానుఒడ్నాల రమేష్ మరియు ఒడ్నాల లక్ష్మి, తుమ్మ వంశీ కు ధన్యవాదములు తెలియజేస్తున్నాను.

# నియోజక వర్గ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లిన ఎమ్మె ల్యే సంజయ్

● చెప్పులు అరిగేలా తిరిగిన ఈ ప్రభుత్వం ఇప్పటి వరకు

ఒక్క రూ పాయి నిధులు విడుదల చేయ లేదు

అక్షర వేదం/కోరుట్ల మార్చి 18: శాసన సభ సమావేశాల్లో భాగంగా మంగళవారం జీరో అవర్ లో కో రుట్ల నియోజకవర్గ పలు సమస్య లను ప్రభుత్వం దృష్టికి తీసుకువ చ్చిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ ప్ర భుత్వం ఏర్పడి 15 నెలలు అవు తుంది.గ్రామీణ నియోజకవర్గం అ యిన నాకు కోరుట్ల రెండు మున్సి పాలిటీ లు ఉన్నాయి గత ప్రభు త్వంలో కేసీ ఆర్,కేటీఆర్ మున్సి పాలిటీ అభి వృద్ధి కోసం15 కోట్ల రూపాయలు నిధులు కేటాయించా రు.నా చెప్పులు అరిగేలా తిరిగిన ఈ ప్రభుత్వం ఇప్పటి వరకు ఒక్క రూపాయి నిధులు విడుదల చేయ లేదు.మున్సిపల్ శాఖ ముఖ్యమం త్రి దగ్గరే ఉంది అలాగే ఫైనాన్స్ మి ని స్టర్ బట్టి విక్రమార్క చొరవ తీసు కొని ఆ నిధులు విడుదల చేయాలి అని ఎమ్మెల్యే కోరారు.మెట్ పల్లి ప్ర భుత్వ హాస్పిటల్ శిథిలావస్థకు వ చ్చి పెచ్చులు ఊడుతుంది.వైద్య శా ఖ మంత్రి కి పలుమార్లు విన్నవిం చాను వారు కూడా సంతకం చేశా రు కానీ నిధులు మంజూరు కావ డం లేదు.నిత్యం పేద ప్రజలు వై ద్యం కొరకు వచ్చే ప్రభుత్వ హాస్పి టల్ ఆధునీకరించడానికి నిధులు మంజూరు చేయగలరు అని అసెం బ్లీ లో ఎమ్మెల్యే కోరారు. మల్లాపూ ర్ మండలం మోగిలిపేట గ్రామంలో సుమారు 350 మందికి రుణమాఫీ కాలేదు.కానీ డిప్యూటీ సి.ఎం మొ న్న అసెంబ్లీ లో రుణమాఫీ సంపూ ర్ణాంగా చేశాం అని చెప్పారు.రుణ మాఫీ కానీ ఆ గ్రామ రైతులు కలెక్ట ర్ కు ప్రజావాణి లో మాకు రుణ మాఫీ కాలేదు అని వినతి పత్రం ఇ వ్వడానికి వెళితే వాళ్ళని అరెస్ట్ చే శారు.అలాగే అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో ఈ ప్రభు త్వం తమ సమస్యలు చెప్పుకునే వారికి ముందస్తు అరెస్ట్ లుచేస్తుం ది.ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమా ర్క అందరికి రుణమాఫీ అయ్యింది అంటున్నారు.ప్రభుత్వం ఒకసారి రుణమాఫీ పై క్రాస్ చెక్ చేసుకొని అందరికి రుణమాఫీ అయ్యేలా చ ర్యలు తీసుకోవాలి.మా నియోజక వర్గం మల్లాపూర్ మండలంలో రే గుంట మాటు కాలువ సుమారు 2000 ఎకరాలకు సాగు నీరు అం దిస్తుంది.ఆ కాలువలో సహజంగా ఏర్పడిన చిన్న చిన్న అడ్డంకులను సుమారు 2 కోట్ల నిధులు కేటా యించి మరమ్మతులు చేసినట్ల యితే రేగుంట,వెంపల్లి గ్రామాలకు 2000 ఎకరాలకు సాగు నీరు అం దించవచ్చు కావున నిధులు మం జూరు చేయాలి.ముఖ్యమంత్రి రే వంత్ రెడ్డి,డిప్యూటీ సి.ఎం ఫైనాన్స్ మినిస్టర్ మా నియోజకవర్గం పై దృ ష్టి పెట్టి నిధులు కేటాయించాలని అసెంబ్లీ లో కోరారు.



# వాహనం అదుపుతప్పి యువకుడు మృతి

అక్షర వేదం/చిట్యాల, మార్చి 18: జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలోని లక్ష్మీపూర్ తండా గ్రామం వద్ద సోమవారం అర్ధరాత్రి పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన పోతనవేన అజయ్ కుమార్(24) పనుల నిమిత్తం చిట్యాల మండలం వైపు వచ్చినట్లు చెప్పారు. ఈ క్రమంలో మండలంలోని ఒడితల గ్రామ ప్రధాన రహదారి నుండి భూపాలపల్లి మండలం మొరంచవైపు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా లక్ష్మీపూర్ తండా గ్రామం తన వద్ద బైక్ అదుపుతప్పి కిందపడటంతో గాయాలపాలయ్యాడు. గమనించిన స్థానికులు108 వాహనానికి కాల్ చేయగా. అంబులెన్స్‌లో భూపాలపల్లిలోని వంద పడకల ఆస్పత్రికి తరలించగా అప్పటికే అజయ్ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారి ంచారు. మృతుడి తండ్రి వీరేశం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రవణ్ కుమార్ తెలిపారు.



# న్యాయంగా యాదవులకు దక్కాల్సిన హక్కులు సాధించుకునే వరకు ఉద్యమిద్దాం

● యాదవ సంఘం అడహాక్ కమిటీ

జగిత్యాల జిల్లా అధ్యక్షుడు గనవే ని మల్లేష్ యాదవ్

అక్షర వేదం/కోరుట్ల మార్చి 18: జనాభా ప్రాతి పదికన న్యాయంగా యాదవులకు దక్కాల్సిన హక్కు లను సాధించుకునే వరకు యాద వులందరం కలిసి కట్టుగా ఉద్యమి ద్దామని యాదవ సంఘం అడహాక్ కమిటీ జిల్లా అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్ జిల్లా సహాదారు తొట్ల చిన్నయ్య యాదవ్ , ఇంచార్జి లు తిప్పణవేణి రవి యాదవ్, అం కం శంకర్ యాదవ్ ,గుండేల నాగేష్ యాదవ్ అన్నారు.మంగళవారం మెట్ పల్లి మండలం మూడు బొ మ్మల మేడి పల్లి గ్రామంలో గ్రామ యాదవ సంఘ సమావేశం నిర్వ హించి సభ్యత్వాల ద్వార సంఘ బలోపేతం యాదవుల సమస్యల పరిష్కారం హక్కుల సాధన తదిత ర విషయాలు చర్చించి పలు నిర్ణ యాలు తీసుకున్నారుఅనంతరం గ్రామ సంఘ సభ్యులు మొత్తం స భ్యత్వం తీసుకోగ జిల్లా కార్యవర్గ సభ్యులతో కలిసి సభ్యత్వ రసీదు లని అందించిన జిల్లా అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్.ఈ కార్య క్రమంలోసంఘ పెద్దమనుషులు సభ్యులుగుండెల జలందర్ యాద వ్, పంతంగి రాజేందర్ యాదవ్, బైరి రమేష్ యాదవ్, పంచతి జ లంధర్ యాదవ్ శివయ్య యాదవ్, సంజీవ్ యాదవ్, ధశరథం యాద వ్, భూమేష్ యాదవ్, స్వప్న యా దవ్,నవ్య యాదవ్ లత యాదవ్, రాద యాదవ్, శేఖర్ యాదవ్ తది తరులు పాల్గొన్నారు..




# విష్ణుప్రియ, టేస్టీతేజకు నోటీసులు



బెట్టింగ్ యాప్స్ వ్యవహారంలో పంజాగుట్ట పోలీసులు విచారణను వేగవంతం చేశారు. యువత జీవితాలతో చెలగాటం ఆడుతున్న బెట్టింగ్ యాప్స్‌ని ప్రమోటు చేస్తున్న టీవీ నటులు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లు సహా మంది పోలీసులు సోమవారం కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో పోలీసులు యాంకర్, బిగ్‌బాస్ ఫేమ్ విష్ణుప్రియ, యూట్యూబర్, కమెడియన్ టేస్టీ తేజకు పోలీసులు నోటీసులు జారీ చేశారు. మంగళవారం సాయంత్రం 4 గంటలకు విచారణకు రావాలని నోటీసుల్లో ఆదేశించారు. విచారణ తర్వాత మరికొందరికి సైతం విచారణకు రావాలని నోటీసులు ఇచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తున్నది. ఇప్పటికే బెట్టింగ్ యాప్స్‌ని ప్రమోట్ చేసిన ఇతర వ్యక్తులపై సైతం పోలీసులు ప్రత్యేకంగా దృష్టి సారించారు. బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేసిన ఇన్‌ఫ్లుయెన్సర్లు, యూట్యూబర్స్, టీవీ నటుల్లో పలువురిపై కేసులు నమోదైన విషయం తెలిసిందే. యాంకర్లు విష్ణుప్రియ, శ్యామల, హర్షసాయి, ఇమ్రాన్ ఖాన్, టేస్టీ తేజ, కిరణ్ గౌడ్, రీతూ చౌదరి, సుప్రీత, సుధీర్, అజయ్, సన్నీ యాదవ్ పలువురిపై పలు సెక్షన్లతో పాటు యాక్టుల కింద కేసులు నమోదు చేశారు. ఇప్పటికే సేకరించిన యాప్స్ లింక్స్ ఆధారంగా పోలీసులు నోటీసులు జారీ చేస్తున్నట్లు సమాచారం.

# అత్యధికంగా పన్ను చెల్లించిన బిగ్‌బీ

బాలీవుడ్ స్టార్ అమితాబ్ బచ్చన్ కొత్త రికార్డు క్రియేట్ చేశాడు. అత్యధిక పన్ను చెల్లిస్తున్న సెలబ్రిటీగా చరిత్రకెక్కాడు. 2024-2025 సంవత్సరానికి బిగ్ బీ అమితాబ్.. సుమారు 120 కోట్ల ఆదాయ పన్ను చెల్లించారు. పన్ను చెల్లింపుల్లో ఆయన షారూక్ ఖాన్, విజయ్‌లను దాటేశారు. గత ఏడాది షారూక్ ఖాన్ 92 కోట్ల ట్యాక్స్ చెల్లించారు. అయితే ఇప్పుడు ఆ రికార్డును బాలీవుడ్ నటుడు అమితాబ్ చెరిపేశారు. 82 ఏళ్ల ఆ స్టార్ నటుడు 2024-25 సంవత్సరానికి 120 కోట్ల పన్ను కట్టారు. కల్కి 2898 ఏడీ, వెట్టియాన్ చిత్రాల్లో అమితాబ్ నటనపై ప్రశంసలు కురిశాయి. బ్రాండ్ ఎండోర్స్‌మెంట్లతోనూ బిగ్ బీ ఆర్జన రెట్టింపు అయ్యింది. కౌన్ బనేగా కరోడ్‌పతి సీజన్ 16 ద్వారా కూడా ఆయన ఆదాయం పెరిగింది. రియల్ ఎస్టేట్ వ్యాపారం ద్వార కూడా అమితాబ్ తన ఆదాయాన్ని పెంచుకున్నది. చిత్రాలు, టాప్ బ్రాండ్లకు ప్రమోటర్‌గా



అమితాబ్ అత్యధిక స్థాయిలో ఆర్జిస్తున్నారు. అయితే 2024-25 సంవత్సరానికి ఆయన సుమారు 350 కోట్లు ఆర్జించినట్లు రికార్డులు చెబుతున్నాయి. ఫిల్మ్ ఇండస్ట్రీకి చెందిన వ్యక్తుల్లో అత్యధికంగా ఆర్జిస్తున్న ఆర్టిస్టుగా అమితాబ్ నిలిచారు. పన్ను చెల్లింపుల్లో దేశ ప్రజలకు అమితాబ్ రోల్‌మోడల్‌గా ఉంటాడని ఓ వ్యక్తి తెలిపారు. సెక్షన్ 84, కల్కి 2898 ఏడీ సీక్వెల్‌లో కూడా అమితాబ్ నటిస్తున్నాడు.

# మహేష్‌బాబు సినిమాలో ప్రియాంకచోప్రా క్యారెక్టర్ లీక్..?

దర్శకధీరుడు రాజమౌళి, మహేష్ బాబు కాంబోలో ప్రస్తుతం ఎస్ఎస్ఎంబీ29 అనే చిత్రం స్లో అండ్ స్టడీగా చిత్రీకరణ జరుపుకుంటుంది. ఒడిశాలో ఈ మూవీ షూటింగ్ జరుపుకుంటున్నట్టు తెలుస్తుండగా, అక్కడ షూట్ ప్రారంభించిన మొదటి రోజే ఓ వీడియో లీక్ అయింది. జక్కన్న తీసిన సీన్స్ అన్ని లీక్ కావడంతో ఆయన షూటింగ్‌లో ఇప్పుడు చాలా స్ట్రిక్ట్ యాక్షన్ అమలు చేస్తున్నట్టు తెలుస్తుంది. అయితే తాజాగా ఈ చిత్రానికి సంబంధించి ఓ వార్త నెట్టింట హల్‌చల్ చేస్తుంది. ఇందులో ప్రియాంక చోప్రా ముఖ్య పాత్ర పోషిస్తుండగా, ఆమెని నెగెటివ్‌గా జక్కన్న చూపించబోతున్నట్టు సమాచారం. ఇక ఈ సినిమాలో హీరోయిన్ ఎవరనేది ఇంకా అధికారిక ప్రకటన రాని నేపథ్యంలో ఇప్పుడు ఈ వార్త సోషల్ మీడియాని షేక్ చేస్తుంది. రాజమౌళి సినిమా అంటే ట్విస్ట్‌లు మాములుగా ఉండవు. ఏది చేసిన కూడా అది సంచలనమే అవుతుంది. ప్రస్తుతం నెట్టింట చక్కర్లు కొడుతున్న ఈ వార్తలలో నిజమెంత ఉందనేది తెలియాల్సి ఉంది. ఇక రాజమౌళి తన సినిమా షూటింగ్ జరుగుతున్నప్పుడు కేవలం నటన, టెక్నికల్ అంశాల్లోనే కాకుండా సెట్ లో క్రమశిక్షణ మరియు పర్యావరణంపై కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటారనే విషయం మనకు తెలిసిందే. ఇది మరో సారి వెల్లడైంది. మహేష్ తో షూటింగ్ చేస్తున్న ఆ లోకేషన్ లో ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేదించారు. కఠిన నిబంధనలతో షూటింగ్ ఈ మూవీ సెట్ లో రాజమౌళి అమలు చేస్తున్నట్లు తెలుస్తుంది. హీరో మహేష్ బాబుకు ఇద్దరూ ప్రియాంక చోప్రా కు ఇద్దరు అసిస్టెంట్లకు మాత్రమే లొకేషన్లో పర్మిషన్ ఇవ్వగ మిగతా ఆర్టిస్టులకు ఒక్కొక్కరికి ఒక అసిస్టెంట్ మాత్రమే అనుమతిచ్చారట జక్కన్న. నిజానికి ప్రియాంక చోప్రా కు మేకప్ మరియు వ్యక్తిగత సహాయకులగా దాదాపు 13 మంది ఉంటారు కానీ ఈ సెట్లో కేవలం ఇద్దరికీ మాత్రమే అనుమతి ఇవ్వడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ ఒడిశా లోని కోరాపూట్ జిల్లాలో జరుగుతుంది.



# అభినయకు కాబోయే భర్త విశాల్ కాదు..కార్తీక్



తమిళనాడుకు చెందిన అభినయ తెలుగు ప్రేక్షకులకి కూడా చాలా సుపరిచితం. అభినయ మొదటి తెలుగు సినిమా 2009లో వచ్చిన "నాడోడిగల్" మలయాళ సినిమాకు రీమేక్ అయిన "శంభో శివ శంభో". రవితేజ హీరోగా వచ్చిన శంభో శివ శంభో సినిమాలో అవకాశం దక్కించుకొని చాలా ఫేమస్ అయింది. అలానే సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు సినిమాలో మహేష్ బాబు, వెంకటేష్ ల సోదరిగా కూడా నటించి ప్రశంసలు అందుకుంది. ఆమె నటనతో ఎంతోమంది ప్రేక్షకులను మెప్పించారు. కింగ్, దమ్ము, ధ్రువ, సీతా రామం, గామీ తదితర తెలుగు సినిమాలతో తెలుగు ప్రేక్షకులకి చాలా దగ్గరైన అభినయ .. మార్క్ ఆంటోనీ వంటి డబ్బింగ్ సినిమాలతోనూ తెలుగు ఆడియెన్స్ ని మెప్పించింది. అయితే కొద్ది రోజుల క్రితం అభినయ నిశ్చితార్థం చేసుకుంది. ఉంగరాలు మార్చుకొని, గుడిగంటలు కొడుతున్న ఫొటోని పంచుకుంది. దీంతో అభినయ పెళ్లి చేసుకోబోయే వ్యక్తి ఎవరు, ఆయన బ్యాక్‌గ్రౌండ్ ఏంటి అనే విషయాల గురించి ఆరాలు తీసారు. కొందరైతే విశాల్‌తో ఈ అమ్మడి వివాహం జరగబోతుందంటూ ప్రచారాలు చేశారు. కాని అభినయ కు కాబోయే భర్త పేరు కార్తీక్. కొద్ది రోజుల క్రితం ఇతని పుట్టిన రోజు సందర్భంగా ఇద్దరూ కలిసి దిగిన ఫొటోలను షేర్ చేసి అందరిలో ఉన్న అనేక అనుమానాలని పటాపంచలు చేసింది.కార్తీక్.. హైదరాబాద్‌కి చెందిన వ్యక్తి కాగా, ప్రముఖ బిజినెస్ మ్యాన్ అని తెలుస్తోంది. హైదరాబాద్‌లోనే అతను పలు వ్యాపారాలు నిర్వహిస్తున్నట్లు సమాచారం. ఇక అభినయతో అతనికి 15 సంవత్సరాల నుంచే పరిచయముందని, ఇద్దరూ ప్రేమలో కూడా ఉన్న నేపథ్యంలో ఇప్పుడు పెళ్లి చేసుకోవాలని డిసైడ్ అయ్యారట. మరి పెళ్లి తేది ఎప్పుడు ప్రకటిస్తుందో చూడాలి. ఏది ఏమైన అభినయ పెళ్లి పీటలు ఎక్కుతున్ననేపథ్యంలో ఆమెకి ప్రముఖులు, నెటిజన్స్ శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.



# షారుఖ్‌ఖాన్‌తో సుకుమార్ సినిమా?

పుష్ప ది రూల్ సినిమాతో నేషన్ వైడ్ బ్లాక్ బస్టర్ అందుకున్నాడు దర్శకుడు సుకుమార్. అయితే ఈ ప్రాజెక్ట్ అనంతరం సుకుమార్ ఎవరితో సినిమా చేయబోతున్నాడా అని మూవీ లవర్స్ ఆసక్తికరంగా ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే. టాలీవుడ్ సినీ వర్గాల ప్రకారం సుకుమార్ తన నెక్స్ట్ ప్రాజెక్ట్ రామ్ చరణ్‌తో '17' చేస్తాడని అంటుండగా.. మరోవైపు 'పుష్ప 3' కథ రాసే పనిలో ఉన్నడని టాక్ వినిపిస్తుంది. ఇదిలావుంటే.. ఈ రెండు కాకుండా మరో క్రేజీ పాన్ ఇండియా కాంబో తెరమీదకు వచ్చింది. బాలీవుడ్ సూపర్‌స్టార్ షారుఖ్ ఖాన్, దర్శకుడు సుకుమార్ కలిసి ఒక ప్రాజెక్ట్ చేయబోతున్నారని ప్రస్తుతం వార్తలు వైరల్ అవుతున్నాయి. వీరిద్దరు కలిసి ఒక పాన్ ఇండియా ప్రాజెక్ట్ కోసం చేతులు కలపబోతున్నట్లు సోషల్ మీడియాలో టాక్ వినిపిస్తుంది. ఒకవేళ ఇదే నిజమైతే సుకుమార్ పేరు బాలీవుడ్‌లో మారుమోగడం ఖాయం. రూరల్ విలేజ్ బ్యాక్‌డ్రాప్ కథతో ఈ సినిమా రాబోతుండగా.. భారీ బడ్జెట్‌తో ఈ సినిమాను తెరకెక్కించబోతున్నట్లు తెలుస్తుంది. మరోవైపు ఈ సినిమాలో షారుఖ్ ఖాన్‌ను విలన్ పాత్రలో చూపించే ఆలోచనలో సుకుమార్ ఉన్నట్లు సమాచారం. కాగా ఈ ప్రాజెక్ట్‌పై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

# వరుస సినిమాలతో స్పీడ్ పెంచిన రితికాసింగ్





చిన్నప్పటి నుంచి కిక్ బాక్సింగ్ లో శిక్షణ తీసుకున్న రితికా సింగ్ బాక్సింగ్ నేపథ్య కథతో తీసిన 'సాలా ఖదూస్' మూవీతో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చింది. ఈ మూవీ బ్లాక్ బస్టర్ గా నిలిచింది. ఇదే సినిమా తమిళంలో ఇరుడి సుట్రు పేరుతో రీమేక్ అయ్యింది. ఇది కూడా మంచి విజయం సాధించింది. విక్టరీ వెంకటేశ్ నటించిన గురు సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది హీరోయిన్ రితికా సింగ్. ఈ మూవీ తర్వాత అంతగా ఆఫర్స్ రాలేదు.. తెలుగులో పెద్దగా కనిపించక పోయినా తమిళ్ లో సినిమాలు చేస్తుంది. చిన్నప్పటి నుంచి కిక్ బాక్సింగ్ లో శిక్షణ తీసుకున్న రితికా సింగ్ బాక్సింగ్ నేపథ్య కథతో తీసిన 'సాలా ఖదూస్' మూవీతో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చింది. ఈ మూవీ బ్లాక్ బస్టర్ గా నిలిచింది. ఇదే సినిమా తమిళంలో ఇరుడి సుట్రు పేరుతో రీమేక్ అయ్యింది. ఇది కూడా మంచి విజయం సాధించింది. ఇప్పుడు తెలుగుతోపాటు తమిళం, మలయాళం చిత్రాల్లో నటిస్తూ తనకంటూ ఓ గుర్తింపు సంపాదించుకుంటుంది. గురు సినిమా తర్వాత తర్వాత విజయ్ సేతుపతితో కలిసి ఆండవన్ కట్టలై, అలాగే రాఘవ లారెన్స్ సరసన శివలింగ సినిమాల్లో నటించింది రితిక. ఈ రెండు చిత్రాలు కూడా హిట్ గా నిలిచాయి. గురు తర్వాత నేరుగా మరే తెలుగు సినిమాలోనూ నటించలేదు రితిక. కేవలం నీవెవ్వరో అనే సినిమాలో కనిపించింది. ఇక ఈ ముద్దుగుమ్మ చివరిగా రజనీకాంత్ వెట్టయాన్ సినిమాలో నటించింది. వెట్టయాన్ చిత్రంలో కీలకపాత్ర పోషించింది. ఇందులో పవర్ ఫుల్ పోలీసాఫీసర్ గా ఆకట్టుకుందీ అందాల తార. సినిమాల సంగతి పక్కన పెడితే.. రితిక సోషల్ మీడియలో ఫుల్ యాక్టివ్ గా ఉంటుంది. ఈ ముద్దుగుమ్మ చేసే వర్కౌట్లకు అభిమానులు, నెటిజన్లు ఆశ్చర్యపోతుంటారు. అలాగే కొన్ని క్రేజీ ఫోటోలను కూడా సోషల్ మీడియాలో పంచుకుంటూ ఉంటుంది ఈ వయ్యారి భామ. తాజాగా రితిక షేర్ చేసిన ఫోటోలు నెట్టింట వైరల్ గా మారాయి.